**విలేఖరులు కావలెను**

ప్రతికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :100 గురువారం, నవంబర్ 7, 2024 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2



# ట్రంప్ 2.0

## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయభేరి

దేశ 47వ అధ్యక్షుడిగా ఎన్నిక..

రిపబ్లికన్ పార్టీ 292..
డెమొక్రటిక్ పార్టీ 223

స్వింగ్ స్టేట్స్ అన్నీ ట్రంప్ పరమే

జనవరి 6న అధికారిక ప్రకటన

స్వర్ణయుగం తెస్తా: ట్రంప్

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ దుమ్ము రేపారు. హోరాహోరీ పోరు తదితర విశ్లేషణలన్నింటినీ తోసిరాజంటూ డెమొక్రాట్ల అభ్యర్థి, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌పై ఘనవిజయం సాధించారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి వెల్లడైన ఫలితాల్లో విజయానికి కావాల్సిన 270 ఎలక్టోరల్ కాలేజీ ఓట్ల మార్కును ట్రంప్ అలవోకగా దాటేశారు. తద్వారా నాలుగేళ్ల విరామం తర్వాత రెండోసారి అధ్యక్ష పీఠాన్ని చేజిక్కించుకున్నారు. గ్రోవర్ క్లీవ్‌లాండ్ తర్వాత అమెరికా చరిత్రలో ఈ ఘనత సాధించిన ఏకైక నేతగా నిలిచారు. ఆ క్రమంలో పలు ఇతర రికార్డులూ సొంతం చేసుకున్నారు. అత్యంత ఎక్కువ వయసులో అమెరికా అధ్యక్షునిగా ఎన్నికైన వ్యక్తిగా కూడా 78 ఏళ్ల ట్రంప్ నిలిచారు. క్రిమినల్ అభియోగాల్లో దోషిగా తేలిన ఏకైక మాజీ అధ్యక్షునిగా ట్రంప్ ఇప్పటికే చెత్త రికార్డును మూటగట్టుకోవడం తెలిసిందే. తాజా విజయంతో అలాంటి చరిత్రతో అధ్యక్ష ఎన్నికల్లో నెగ్గిన తొలి నేతగా కూడా నిలిచారు. పైగా పాపులర్ ఓటు కూడా గెలుచుకోవడంతో ట్రంప్ విజయానికి పరిపూర్ణత చేకూరినట్టయింది. 2016లో ట్రంప్ తొలిసారి అధ్యక్షునిగా నెగ్గినప్పుడు ఆయన కంటే ప్రత్యర్థి హిల్లరీ క్లింటన్‌కు 28 లక్షల ఓట్లు ఎక్కువగా రావడం తెలిసిందే. ఈసారి మాత్రం దేశవ్యాప్తంగా పోలైన ఓట్లలో ట్రంప్ ఇప్పటికే హారిస్ కంటే ఏకంగా 50 లక్షలకు పై చిలుకు ఓట్ల మెజారిటీ సాధించారు. 20 ఏళ్ల తర్వాత ఈ ఘనత సాధించిన రిపబ్లికన్ అధ్యక్షునిగా నిలిచారు. అంతేగాక తనకు మాయని మచ్చగా మిగిలిన 2020 అధ్యక్ష ఎన్నికల ఓటమి తాలూకు చేదు గుర్తులను కూడా ఈ గెలుపుతో చెరిపేసుకున్నారు. బైడెన్ విజయాన్ని తిరస్కరిస్తూ తన మద్దతుదారులను క్యాపిటల్ హిల్‌పై దాడికి ఉసిగొల్పి క్రిమినల్ కేసుల్లో ఇరుక్కోవడంతో ట్రంప్ రాజకీయ భవితవ్యం ముగిసినట్టేనని అంతా భావించారు. అలాంటి స్థితి నుంచి పుంజుకుని నాలుగేళ్ల తర్వాత ఆయన సాధించిన ఘనవిజయం రిపబ్లికన్ పార్టీలో ఆనందోత్సాహాలు నింపగా 60 ఏళ్ల హారిస్ ఓటమితో డెమొక్రాట్లు తీవ్ర నైరాశ్యంలో మునిగిపోయారు. విజయం ఖాయం కాగానే ట్రంప్ తన భార్య మెలానియాను ఆప్యాయంగా అక్కున చేర్చుకుని ముద్దాడారు. ఫ్లోరిడాలోని తన వెస్ట్‌పామ్ బీచ్ నివాసం వెలుపల భారీగా గుమిగూడిన అభిమానులకు అభివాదం చేశారు. రన్నింగ్‌మేట్ జేడీ వాన్స్‌తో తన ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం కుటుంబంతో కలిసి అమెరికా ప్రజలనుద్దేశించి

(మిగతా 2వ పేజీలో)



# భూ కబ్జాలపై కఠిన శిక్షలు

ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ చట్టం-1982 స్థానంలో కొత్త చట్టం

జైలు శిక్ష, జరిమానా భారీగా పెంపు..

కలెక్టర్ల ఆధ్వర్యంలో విచారణ

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన

కేబినెట్ సమావేశంలో పలు నిర్ణయాలు

డ్రోన్, సెమి కండక్టర్, డేటా సెంటర్ పాలసీలకు ఆమోదం

కుప్పం, పిఠాపురం అభివృద్ధికి ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలు

టీడీపీ కార్యకర్తలకు 'ఉపాధి' బిల్లులు రూ.331 కోట్ల చెల్లింపునకు పచ్చజెండా

అవసరమైతే 12 శాతం వడ్డీతో ఇవ్వాలని చర్చ

కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన మంత్రి పార్థసారథి

అమరావతి: ప్రస్తుతం ఉన్న ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ చట్టం -1982లో లొసుగులుండటంతో భూ కబ్జాలు పెరిగిపోతున్నందున ప్రస్తుత చట్టాన్ని రద్దు చేసి, కొత్త చట్టం తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి అధ్యక్షతన బుధవారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత చట్టం నగరీకరణ భూ కబ్జాలకే వర్తిస్తుందని.. శిక్షలు, జరిమానాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో కొత్త చట్టం ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మంత్రివర్గ సమావేశం తీసుకున్న నిర్ణయాలను సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కె.పార్థసారథి మీడియాకు వెల్లడించారు. కొత్త చట్టం ప్రకారం ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటవుతుందని, కలెక్టర్ల ఆధ్వర్యంలో విచారణ జరుపుతారని మంత్రి తెలిపారు. ప్రభుత్వ, లేదా ప్రైవేట్ భూముల ఆక్రమణలు చేసినట్లు తేలితే 10 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వరకు జైలు శిక్ష, ఆక్రమణ చేసిన భూమి విలువతో పాటు నష్టపరిహారం (జరిమానా) కూడా విధిస్తారని చెప్పారు. కేబినెట్ మరిన్ని నిర్ణయాలు మంత్రి మాటల్లోనే..

**రూ.1,000 కోట్లు పెట్టుబడి లక్ష్యంగా డ్రోన్ పాలసీ**

ఏపీ డ్రోన్ పాలసీతో పాటు సెమి కండక్టర్ పాలసీ, డేటా పాలసీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.1,000 కోట్లు పెట్టుబడి లక్ష్యంగా 2024%-%29 డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. డ్రోన్ పాలసీ ద్వారా రూ.3 వేల కోట్లు రాబడి వస్తుందని

(మిగతా 2వ పేజీలో)

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసిన సీఎం రేవంత్



# కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలిసిన పవన్ కల్యాణ్

ఏపీ క్యాబినెట్ సమావేశం ముగిశాక ఢిల్లీ వెళ్లిన పవన్

అమిత్ షాతో సమావేశం

ఇది మర్యాదపూర్వక భేటీ అని వెల్లడించిన ఏపీ డిప్యూటీ సీఎం

పదవి చేపట్టాక ఢిల్లీ రావడం ఇదే తొలిసారి అని వివరణ



# హైడ్రాను చూసి బ్యాంకర్లు భయపడొద్దు

రుణాలు ఇవ్వండి.. అన్ని అనుమతులున్న వాటిని ముట్టుకోం

మహిళా సంఘాలు, వ్యవసాయానికి అధిక నిధులివ్వండి

బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




హైదరాబాద్: హైడ్రాను చూసి భయపడొద్దంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు ధైర్యం నింపారు. హైడ్రా గురించి ఆందోళన అవసరం లేదని, హైడ్రా భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని స్పష్టం చేశారు. బుధవారం ప్రజాభవన్‌లో నిర్వహించిన బ్యాంకర్ల ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాలక్ష్మి పథకం మహిళలు గౌరవ మర్యాదలతో జీవించేందుకు దోహదపడుతుందన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలివ్వాలని సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేబినెట్ నిర్ణయించిందని, వీలైతే అంతకుమించి వడ్డీలేని రుణాలు ఇస్తామన్నారు. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు 9 నుంచి 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయని, బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో

(మిగతా 2వ పేజీలో)

# కొడంగల్ ఎత్తిపోతల్లో సీఎం వాటా ఎంత ఢిల్లీ వాటా ఎంత?




బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రెండు సంస్థలకు పనులు పంచి పెట్టి డబ్బులు దండుకునేందుకు కుట్ర..

పొంగులేటి కంపెనీకి మూసీ ప్రాజెక్టు పనులు

సుంకిశాల ఘటనపై నివేదికను సీఎం తారుమారు చేసే చాన్స్

హైదరాబాద్: 'బ్లాక్‌లిస్టులో పెట్టాల్సిన మేఘా కంపెనీతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘవ సంస్థకు రూ.4,350 కోట్ల కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు కట్టబెడుతున్నారు. అనుభవం కలిగిన కంపెనీలను టెక్నికల్ బిడ్‌లో అనర్హులుగా ప్రకటించి రెండు సంస్థలకు కేక్ ముక్క ల్లా పనులు పంచి పెట్టి డబ్బులు దండుకునే కుట్ర చేస్తున్నారు. రూ.4,350 కోట్లలో సీఎం వాటా, ఢిల్లీ వాటా ఎంతో చెప్పాలి..'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు

(మిగతా 2వ పేజీలో)

# ట్రంప్ 2.0



ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. మరోసారి తనపై విశ్వాసముంచినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. "అపూర్వమైన, అత్యంత శక్తిమంతమైన ఫలితమిది. అమెరికా చరిత్రలో స్వర్ణయుగానికి నా విజయం నాంది" అని ప్రకటించారు. "భగవంతుడు ఏదో పెద్ద కారణంతోనే నాకు ప్రాణదానం చేశాడని చాలామంది చెప్పింది నిజమేనని ఈ ఫలితాలు రుజువు చేశాయి" అని ప్రచార పర్వంలో తనపై జరిగిన హత్యా ప్రయత్నాలనుద్దేశించి వ్యాఖ్యానించారు. "ఇది అమెరికా ప్రజల విజయం. అంతేగాక దేశ చరిత్రలోనే అతి గొప్పదైన, కనీవిని ఎరగని రాజకీయ ఉద్యమమిది" అని చెప్పుకొచ్చారు. "నా చివరి శ్వాస దాకా ప్రతి రోజూ మీ కోసం, మీ కుటుంబాల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పోరాడతా. మీ జీవితాల్లో వెలుగులు పంచుతా. ద్రవ్యోల్బణం, అక్రమ వలసలతో సహా అన్ని సమస్యలకూ సమర్థ పరిష్కారం చూపుతా" అని వాగ్దానం చేశారు. ఫలితాల వెల్లడి ప్రక్రియ పూర్తయి ట్రంప్‌ను అధ్యక్షునిగా లాంఛనంగా ప్రకటించేందుకు మరో రెండు నెలలు పట్టనుంది. అనంతరం జనవరి 20న ఆయన ప్రమాణస్వీకారం చేస్తారు. రెండోసారి శ్వేతసౌధంలో అడుగు పెట్టనున్న ట్రంప్‌కు ప్రధాని నరేంద్ర మోదీతో పాటు దేశాధినేతల నుంచి అభినందనలు, శుభాకాంక్ష సందేశాలు వెల్లువెత్తాయి.

**ముందునుంచీ...**

అమెరికావ్యాప్తంగా బుధవారం ఉదయం నుంచి సాయంత్రం దాకా పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఆ వెంటనే రాష్ట్రాలవారీగా ఓట్ల లెక్కింపు మొదలైంది. మొదటినుంచీ ట్రంప్ ఆధిపత్యమే సాగుతూ వచ్చింది. చూస్తుండగానే ఏడు స్వింగ్ రాష్ట్రాల్లోనూ ఆధిక్యంలోకి దూసుకెళ్లారు. వాటిలో ఒకటైన విస్కాన్సిన్‌లో గెలుపుతో ఆయన 270 ఓట్ల మెజారిటీ మార్కును దాటగానే రిపబ్లికన్ నేతలు, అభిమానులు, మద్దతుదారులు దేశవ్యాప్తంగా సంబరాల్లో మునిగిపోయారు. బుధవారం రాత్రి తుది ఫలితాలు వెల్లడయ్యే సమయానికి 538 ఎలక్టోరల్ ఓట్లలో ట్రంప్ 294 సొంతం చేసుకున్నారు. మరోవైపు హారిస్ 223 ఎలక్టోరల్ ఓట్లకే పరిమితమయేలా కన్పిస్తున్నారు. ట్రంప్‌కు 7.1 కోట్ల పై చిలుకు ఓట్లు రాగా ఆమెకు 6.6 కోట్లే వచ్చాయి. 50 రాష్ట్రాలకు గాను అరిజోనా, నెవడా, మెయిన్ ఫలితమే తేలాల్సి ఉంది. అరిజోనాల్లో ట్రంప్ గెలుపు లాంఛనమే కాగా మెయిన్, నెవడాల్లోనూ ఆయన ఇప్పటికే 50 వేల పై చిలుకు ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. ఆ మూడు రాష్ట్రాల్లోని 21 స్థానాలనూ గెలుచుకుని మరోసారి 300 మార్కు అలవోకగా దాటేలా కన్పిస్తున్నారు. 2016 అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఆయనకు 304 ఓట్లు దక్కడం తెలిసిందే. తన ఓటమి ఖాయం కావడంతో హార్వర్డ్ వర్సిటీలో బుధవారం రాత్రి తలపెట్టిన ప్రసంగ కార్యక్రమాన్ని హారిస్ రద్దు చేసుకున్నారు. అధ్యక్షుడు బైడెన్ అభ్యర్థిత్వం పట్ల డెమొక్రాట్ల నుంచే తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆయనకు బదులుగా అనూహ్యంగా బరిలో దిగిన హారిస్‌కు ఈ ఫలితాలు నిరాశ కలిగించేవే. గెలిచి ఉంటే అధ్యక్ష పదవిని అధిష్టించిన తొలి మహిళగా ఆమె చరిత్ర సృష్టించేవారు. ట్రంప్, హారిస్ మధ్య పోటాపోటీ నెలకొన్నట్టు కొద్ది నెలలుగా ఎన్నికల సర్వేలన్నీ పేర్కొంటూ రావడం తెలిసందే. స్వింగ్ స్టేట్లలోనూ అదే పరిస్థితి ఉందని చెప్పడంతో ఫలితాలపై సర్వత్రా నరాలు తెగే ఉత్కంఠ నెలకొంది.

# భూ కబ్జాలపై కఠిన శిక్షలు

అంచనా. డ్రోన్ తయారీ, టెస్టింగ్, ఆర్ అండ్ డీ ఫెసిలిటీకి కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాలు కేటాయింపు. డ్రోన్ స్కిల్ ఇన్‌స్టిట్యూట్, డ్రోన్ పైలెట్ శిక్షణ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు. తద్వారా 15 వేల మందికి ప్రత్యక్షంగా, మరో 25 వేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు. 25 వేల మందికి డ్రోన్ పైలెట్లుగా శిక్షణ ఇస్తారు. రాష్ట్రంలో 20 రిమోట్ పైలెట్ ట్రైనింగ్ కేంద్రాల ఏర్పాటు. 50 డ్రోన్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు. డ్రోన్ రంగంలో పరిశోధనలు చేపట్టే విద్యా సంస్థలకు రూ.20 లక్షలు ప్రోత్సాహం. 2024%-%29 డేటా పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. 2024%-%29 సెమి కండక్టర్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. సెమి కండక్టర్ మాన్యుఫ్యాక్చర్ యూనిట్‌కు 50% కేంద్రం కేపిటల్ సబ్సిడీ ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 30% సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించింది.

**టీడీపీ కార్యకర్తలకు 'ఉపాధి' నజరానా**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వ ఖజానా నుంచి భారీ నజరానా మంజూరు చేస్తూ మంత్రివర్గ సమావేశం నిర్ణయం తీసుకుంది. 2014%-%18 సంవత్సరాల మధ్య నామినేషన్‌పై పనులు చేసిన టీడీపీ కార్యకర్తలకు రూ.331 కోట్లు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. గత చంద్రబాబు ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు, తదితర పనులు చేసిన చిన్న చిన్న కార్యకర్తలను ఆర్థికంగా ఇబ్బందికి గురి చేయడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విజిలెన్స్ విచారణ పేరుతో బిల్లులు ఇవ్వలేదు. చాలా మంది బిల్లుల కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, ప్రభుత్వం ఎప్పుడైనా సరే తిరిగి విచారణ చేయొచ్చని చెప్పింది. నష్టపోయిన వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తగు నిర్ణయం తీసుకోవచ్చని కూడా తెలిపింది. ఈ మేరకు 4.41 లక్షల పనులకు సంబంధించి రూ.331 కోట్లు చెల్లించాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయం తీసుకుంది. ఉపాధి హామీ చట్టం ప్రకారం బకాయిలకు 12 శాతం వడ్డీ కూడా చెల్లించాల్సి ఉందనే విషయంపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చించారు.

మరిన్ని నిర్ణయాలు ఇలా..

జ్యుడీషియల్ ఆఫీసర్ల పదవీ విరమణ వయసు ఈ నెల 1వ తేదీ నుంచి వర్తించేలా 60 నుంచి 61 ఏళ్లకు పెంపు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గాల సమగ్రాభివృద్ధికి కుప్పం, పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీల ఏర్పాటు. ఏపీసీఆర్‌డీఏ పరిధిని 8,352.69 చదరపు కిలో మీటర్లకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం. సత్తెనపల్లి మున్సిపాలిటీలోని 1,069 చదరపు కిలోమీటర్లను, పల్నాడు జిల్లాలోని ఆరు మండలాల్లో 92 గ్రామాలను, బాపట్ల జిల్లాలోని ఐదు మండలాల్లో 62 గ్రామాలను ఏపీ సీఆర్‌డీఏ పరిధిలోకి తెచ్చారు. జాతీయ హైవేలను కలుపుతూ 189 కిలోమీటర్ల పొడవునా ఏపీ సీఆర్‌డీఏలో ఓఆర్ఆర్ నిర్మాణం. పిఠాపురంలో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ కేంద్రం 100 పడకలకు పెంపుతో పాటు 66 అదనపు పోస్టులు మంజూరు. సరసమైన ధరలకు నాణ్యమైన మద్యం సరఫరా చేసేందుకు తీసుకువచ్చిన నూతన మద్యం విధానం మూడు ఆర్డినెన్స్‌ల స్థానే మూడు చట్టాలకు సంబంధించి ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం. జీఎస్టీ చట్ట సవరణ ముసాయిదా బిల్లుకూ ఆమోదం. సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థుల ఫీజు బకాయిలను తల్లుల ఖాతాల్లో కాకుండా నేరుగా కాలేజీ యాజమాన్యాలకు చెల్లించేందుకు కేబినెట్ ఆమోదం. ఏపీ ఎలక్ట్రిసిటీ డ్యూటీ చట్టంలోని సెక్షన్%-%3లో సవరణలకు సంబంధించిన ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం. 1990లో ఎలక్ట్రిసిటీ డ్యూటీ ఆరు పైసలు, 2022లో ఒక రూపాయిగా ఉంది. ఈ డ్యూటీని చెల్లించకుండా న్యాయ స్థానాలకు వెళ్తున్నందున, బకాయిల వసూలుకు వీలుగా చట్టంలో సవరణలు. ఏపీఐఐసీకి 50 ఎకరాల వరకు భూమి కేటాయింపునకు అనుమతివ్వడంతో పాటు ఏపీఐఐసీ చేసిన 311 భూ కేటాయింపులకు కేబినెట్ ఆమోదం.

అంచనా. డ్రోన్ తయారీ, టెస్టింగ్, ఆర్ అండ్ డీ ఫెసిలిటీకి కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాలు కేటాయింపు. డ్రోన్ స్కిల్ ఇన్‌స్టిట్యూట్, డ్రోన్ పైలెట్ శిక్షణ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు. తద్వారా 15 వేల మందికి ప్రత్యక్షంగా, మరో 25 వేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు. 25 వేల మందికి డ్రోన్ పైలెట్లుగా శిక్షణ ఇస్తారు. రాష్ట్రంలో 20 రిమోట్ పైలెట్ ట్రైనింగ్ కేంద్రాల ఏర్పాటు. 50 డ్రోన్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు. డ్రోన్ రంగంలో పరిశోధనలు చేపట్టే విద్యా సంస్థలకు రూ.20 లక్షలు ప్రోత్సాహం. 2024%-%29 డేటా పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. 2024%-%29 సెమి కండక్టర్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. సెమి కండక్టర్ మాన్యుఫ్యాక్చర్ యూనిట్‌కు 50% కేంద్రం కేపిటల్ సబ్సిడీ ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 30% సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించింది.

**టీడీపీ కార్యకర్తలకు 'ఉపాధి' నజరానా**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వ ఖజానా నుంచి భారీ నజరానా మంజూరు చేస్తూ మంత్రివర్గ సమావేశం నిర్ణయం తీసుకుంది. 2014%-%18 సంవత్సరాల మధ్య నామినేషన్‌పై పనులు చేసిన టీడీపీ కార్యకర్తలకు రూ.331 కోట్లు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. గత చంద్రబాబు ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు, తదితర పనులు చేసిన చిన్న చిన్న కార్యకర్తలను ఆర్థికంగా ఇబ్బందికి గురి చేయడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విజిలెన్స్ విచారణ పేరుతో బిల్లులు ఇవ్వలేదు. చాలా మంది బిల్లుల కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, ప్రభుత్వం ఎప్పుడైనా సరే తిరిగి విచారణ చేయొచ్చని చెప్పింది. నష్టపోయిన వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తగు నిర్ణయం తీసుకోవచ్చని కూడా తెలిపింది. ఈ మేరకు 4.41 లక్షల పనులకు సంబంధించి రూ.331 కోట్లు చెల్లించాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయం తీసుకుంది. ఉపాధి హామీ చట్టం ప్రకారం బకాయిలకు 12 శాతం వడ్డీ కూడా చెల్లించాల్సి ఉందనే విషయంపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చించారు.

**మరిన్ని నిర్ణయాలు ఇలా..**

జ్యుడీషియల్ ఆఫీసర్ల పదవీ విరమణ వయసు ఈ నెల 1వ తేదీ నుంచి వర్తించేలా 60 నుంచి 61 ఏళ్లకు పెంపు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గాల సమగ్రాభివృద్ధికి కుప్పం, పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీల ఏర్పాటు. ఏపీసీఆర్‌డీఏ పరిధిని 8,352.69 చదరపు కిలో మీటర్లకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం. సత్తెనపల్లి మున్సిపాలిటీలోని 1,069 చదరపు కిలోమీటర్లను, పల్నాడు జిల్లాలోని ఆరు మండలాల్లో 92 గ్రామాలను, బాపట్ల జిల్లాలోని ఐదు మండలాల్లో 62 గ్రామాలను ఏపీ సీఆర్‌డీఏ పరిధిలోకి తెచ్చారు. జాతీయ హైవేలను కలుపుతూ 189 కిలోమీటర్ల పొడవునా ఏపీ సీఆర్‌డీఏలో ఓఆర్ఆర్ నిర్మాణం. పిఠాపురంలో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ కేంద్రం 100 పడకలకు పెంపుతో పాటు 66 అదనపు పోస్టులు మంజూరు. సరసమైన ధరలకు నాణ్యమైన మద్యం సరఫరా చేసేందుకు తీసుకువచ్చిన నూతన మద్యం విధానం మూడు ఆర్డినెన్స్‌ల స్థానే మూడు చట్టాలకు సంబంధించి ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం. జీఎస్టీ చట్ట సవరణ ముసాయిదా బిల్లుకూ ఆమోదం. సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థుల ఫీజు బకాయిలను తల్లుల ఖాతాల్లో కాకుండా నేరుగా కాలేజీ యాజమాన్యాలకు చెల్లించేందుకు కేబినెట్ ఆమోదం. ఏపీ ఎలక్ట్రిసిటీ డ్యూటీ చట్టంలోని సెక్షన్-3లో సవరణలకు సంబంధించిన ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం. 1990లో ఎలక్ట్రిసిటీ డ్యూటీ ఆరు పైసలు, 2022లో ఒక రూపాయిగా ఉంది. ఈ డ్యూటీని చెల్లించకుండా న్యాయ స్థానాలకు వెళ్తున్నందున, బకాయిల వసూలుకు వీలుగా చట్టంలో సవరణలు. ఏపీఐఐసీకి 50 ఎకరాల వరకు భూమి కేటాయింపునకు అనుమతివ్వడంతో పాటు ఏపీఐఐసీ చేసిన 311 భూ కేటాయింపులకు కేబినెట్ ఆమోదం.


# రాత్రికిరాత్రే బుల్డోజర్లతో రాలేరు

**నోటీసులు ఇవ్వకుండా చాటింపు వేస్తారా?.. ఇది అహంకారం, అరాచకం**

**ఆక్రమణల పేరుతో ఇళ్లను కూల్చలేరు**

**నిబంధనలు పాటించాల్సిందే.. యూపీ సర్కారుపై సుప్రీంకోర్టు ఆగ్రహం**

న్యూఢిల్లీ, నవంబరు 6 : ఆక్రమణల తొలగింపు పేరుతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందంటూ సుప్రీంకోర్టు బుధవారం తీవ్రంగా తప్పు పట్టింది. రాత్రికిరాత్రే బుల్డోజర్లు పంపి అక్రమ నిర్మాణాల పేరుతో ఇళ్లను కూల్చివేయజాలదని స్పష్టం చేసింది. 3.7 చదరపు మీటర్ల స్థలాన్ని ఆక్రమించారన్న కారణంతో ఇల్లును కూల్చి వేసినందుకు బాధితునికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఇందుకు బాధ్యులైన అధికారులపై దర్యాప్తు జరపాలని సూచించింది. రోడ్డు విస్తరణ సమయంలో ఎలా వ్యవహరించాలో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మార్గదర్శకాలు జారీ చేసింది. 2019లో రోడ్డు విస్తరణ పేరుతో.. ఆక్రమణలో ఉందంటూ తన ఇంటిని కూల్చి వేశారని ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్‌కు చెందిన మనోజ్ తిబ్రేవాల్ ఆకాశ్ 2020 నవంబర్ 7న పిటిషన్ దాఖలు చేశారు. దానిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రల ధర్మాసనం విచారణ జరిపింది. "ఇళ్లను కూల్చివేయడానికి మీరు రాత్రికి రాత్రే రాలేరు. ఖాళీ చేసేందుకు ఆ కుటుంబానికి సమయం కూడా ఇవ్వలేదు. ఇంట్లోని సామాను మాటేమిటి?" అని ధర్మాసనం యూపీ ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. "ఇది అహంకారంతో చేసిన చర్యే తప్ప చట్టబద్ధమైనది కాద"ని స్పష్టం చేసింది. 2019లో మహరాజ్‌గంజ్ జిల్లాలో ఇదే పద్ధతిలో 123 నివాసాలను కూల్చివేశారని తెలిపింది. "ఇలా ఇళ్లను ఎలా కూల్చి వేస్తారు? ఇది పూర్తి అరాచకం కాదా? నడుచుకుంటూ వస్తారు... ఎవరో ఒకరి ఇంటిని కూల్చి వేస్తారు... నోటీసు లేదు, ఏమీ లేదు" అని వ్యాఖ్యానించింది. హద్దులు గుర్తించకుండా, నిబంధనలు పాటించకుండా, నోటీసులు ఇవ్వకుండా ఎందుకు ఇలా చేశారని ప్రశ్నించినప్పుడు "తుడుం దెబ్బ (మునాది), లౌడ్ స్పీకర్



ద్వారా చాటింపు వేశామ"ని ప్రభుత్వ న్యాయవాది సమాధానం ఇచ్చారు. "అంటే ఏ వ్యక్తికీ నోటీసు ఇవ్వలేదన్నమాట" అని ధర్మాసనం మళ్లీ ప్రశ్నించింది. దేన్ని ఆధారం చేసుకొని అక్రమ కట్టడంగా గుర్తించారని అడిగింది. రోడ్డు విస్తరణ కోసం ఆ స్థలాలను తీసుకున్నామని న్యాయవాది జవాబిచ్చారు. "అదొక సాకు మాత్రమే. మీ వద్ద నిజమైన కారణాలు ఉన్నట్టు కనిపించడం లేద"ని వ్యాఖ్యానించింది. "తుడుం ద్వారా చాటింపు వేసి ఇళ్లను ఖాళీ చేయండి. మేం కూల్చడానికి వచ్చామని చెప్పలేరు" అని స్పష్టం చేసింది. ఇలాంటి ఇతర సంఘటనలపైనా దర్యాప్తు జరిపి, బా?ధ్యులైన కాంట్రాక్టరు, అధికారులను గుర్తించాలని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు, అవసరమైతే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సూచించింది.

## కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాను కలిసిన పవన్ కల్యాణ్

**ఏపీ క్యాబినెట్ సమావేశం ముగిశాక ఢిల్లీ వెళ్లిన పవన్**

**అమిత్ షాతో సమావేశం**

**ఇది మర్యాదపూర్వక భేటీ అని వెల్లడించిన ఏపీ డిప్యూటీ సీఎం**

**పదవి చేపట్టాక ఢిల్లీ రావడం ఇదే తొలిసారి అని వివరణ**

ఇవాళ ఏపీ క్యాబినెట్ సమావేశం ముగిసిన అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. హస్తినలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిశారు. అమిత్ షాతో సమావేశం ముగిసిన అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టాక, ఢిల్లీ రావడం ఇదే మొదటిసారి అని వెల్లడించారు. ఇవాళ అమిత్ షాను మర్యాదపూర్వకంగానే కలిశానని తెలిపారు. గతంలో ఎన్నో పర్యాయాలు ఢిల్లీ వచ్చానని, అయితే ఈసారి ఉప ముఖ్యమంత్రి హెూదాలో వచ్చానని, దాంతో తనపై మరింత బాధ్యత ఉందని భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ పర్యటనలో నేడు ఢిల్లీలో ఇంకెవరినీ కలవబోవడంలేదని పవన్ స్పష్టం చేశారు. కాగా, ఈ పర్యటన పట్ల పవన్ ఎక్స్ లోనూ స్పందించారు. "ఏపీ ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం మీరు అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు అమిత్ షా గారూ" అంటూ పవన్ ట్వీట్ చేశారు.

## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కలిసిన సీఎం రేవంత్

హైదరాబాద్: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ బుధవారం అయ్యారు. రాజ్‌భవన్‌లో జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీలో సీఎం వెంట ఉప ముఖయమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, నేటి నుంచి ప్రారంభమైన కులగణన వివరాలను గవర్నర్‌కు సీఎం వివరించారు. ఈ ప్రక్రియకు సంబంధించి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, సర్వే తీరు, పూర్తి స్థాయి వివరాలను గవర్నర్‌కు అందించారు. కులగణన అంశంతో తెలంగాణ దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. మగ్ర సర్వేను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా తన సోదరుడి కూతురు వివాహానికి గవర్నర్‌ను రేవంత్ ఆహ్వానించారు.

## హైడ్రాను చూసి బ్యాంకర్లు భయపడొద్దు

పనిచేయాలన్నారు. మహిళల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వమే బస్సులు కొనుగోలు చేసి వారికి లీజుకు ఇవ్వాలని ఆలోచన సైతం చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటుచేసే సూక్ష్మ, మధ్యతర పారిశ్రామిక పార్కుల్లో మహిళలకు ప్రత్యేకంగా కేటాయింపులు చేస్తున్నట్టు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాలు తీసుకున్న రుణాలకు సంబంధించి వన్ టైం సెటిల్‌మెంట్ చేసే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, మున్సిపల్ పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, సెర్ప్ సీఈఓ దివ్యదేవరాజన్, పురపాలక సంచాలకులు, కమిషనర్ శ్రీదేవి పాల్గొన్నారు. వనరుల సమీకరణ: సామాన్య ప్రజలపై భారం మోపకుండా వనరుల సమీకరణపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. బుధవారం ప్రజాభవన్‌లో ఆదాయ వనరుల సమీ కరణపై వాణిజ్య పన్నులు, రవాణా, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, మైనింగ్, ఎక్సైజ్ శాఖల ఉన్నతాధికారు లతో భట్టి భేటీ అయ్యారు. సమావేశంలో భాగంగా శాఖల వారీగా సాధించిన పురోగతి వివరాలు, ఆదాయ సమీకరణ కోసం రూపొందించిన ప్రణాళి కలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిప్యూటీ సీఎంకు అధికారులు వివరించారు. భట్టి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే పన్ను ఎగవేతదారులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఇసుకను అందరికీ అందుబాటులో ఉంచడానికి కావలసిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుకుమార్ సుల్తానియా, రెవెన్యూ, వాణిజ్య పనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, భూగర్భ గనుల శాఖ సెక్రటరీ సురేంద్రమోహన్, ఎక్సైజ్ శాఖ కమిషనర్ శ్రీధర్, రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ బుద్ధ ప్రకాశ్ పాల్గొన్నారు.

## కొడంగల్ ఎత్తిపోతల్లో సీఎం వాటా ఎంత ఢిల్లీ వాటా ఎంత?

డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ భవన్ లో మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మె ల్యే వివేకానంద్ తదితరులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.

**గతంలో అరాచక కంపెనీ, ఆంధ్రా కంపెనీ అన్నారుగా..**

'రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో 'ఈస్ట్ ఇండియా కంపెనీ'అని పేర్కొన్న మేఘా సంస్థకే ముఖ్యమంత్రి హెూదాలో ఇప్పుడు రూ.వేల కోట్ల విలువ చేసే పనులు అప్పగిస్తున్నారు. గతంలో 'అరాచక కంపెనీ', 'ఆంధ్రా కంపెనీ', 'పొలిటికల్ మాఫియా'అని సదరు కాంట్రాక్టు సంస్థపై ఆరోపణలు చేసిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు దానిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? హైదరాబాద్ నగరానికి కృష్ణా జలాలను తెచ్చేందుకు చేపట్టిన సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ సదరు సంస్థ నేరపూరిత నిర్లక్ష్యం మూలంగా కూలిపోయినా బ్లాక్ లిస్టులో పెట్టకపోవడానికి కారణమేంటో చెప్పాలి. కాంట్రాక్టు సంస్థను బ్లాక్‌లిస్టులో పెట్టాలని విచారణ కమిటీ ఇచ్చిన రిపోర్టును రేవంత్‌రెడ్డి తారుమారు చేసే అవకాశం ఉంది. ఆ నివేదికను వెంటనే బయట పెట్టాలి..'అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**గోదావరి జలాల పేరిట రూ.5,500 కోట్ల కుంభకోణం**

'ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్'నిబంధన పక్కన పెట్టి మంత్రివర్గ సభ్యుడైన పొంగులేటికి సంబంధించిన కంపెనీకి మూసీ ప్రాజెక్టు పనులు ఇస్తున్నారు. రేవంత్‌కు సహాయ మంత్రిలా వ్యవహరిస్తున్న బండి సంజయ్ కూడా దీనిపై మాట్లాడటం లేదు. ఇతర రాష్ట్రాల్లో తెలంగాణ గురించి మాట్లాడుతున్న మోదీ ఇక్కడ జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవడం లేదు. కొండపోచమ్మ సాగర్ నుంచి గోదావరి జలాలను హైదరాబాద్‌కు తరలించేందుకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1,100 కోట్లతో ప్రతిపాదించిన పనులు రద్దు చేశారు. ఇప్పుడు అంచనాలు రూ.5,500 కోట్లకు పెంచి మరో భారీ కుంభకోణానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపింది. ఈ ప్రాజెక్టును కూడా 'ఈస్ట్ ఇండియా కంపెనీ'కి ఇచ్చేందుకే ఒప్పందాలు కుదుర్చుకున్నారు. సీఎం చెప్పిన చోట అధికారులు సంతకాలు పెడితే ఉద్యోగాలు ఊడటం ఖాయం..'అని మాజీమంత్రి హెచ్చరించారు. 'అరెస్టులు అంటూ అందరి జాతకాలు చెప్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తాను జైలుకు వెళ్లకుండా చూసుకోవాలి. పొంగులేటి నివాసంలో జరిగిన ఈడీ దాడులపై ఇప్పటివరకు బీజేపీ స్పందించలేదు. ఐటీసీ కోహినూర్ హెూటల్లో అదానీ కాళ్లు పట్టుకుని, కడుపులో తలపెట్టి తనను కాపాడాలని పొంగులేటి కోరాడు. రేవంత్ నివాసంలో గౌతమ్ అదానీ కొడుకు కరణ్ అదానీతో నాలుగు గంటల సుదీర్ఘ భేటీ జరిగింది. ఈడీ దాడిలో ఏం జరిగిందో పొంగులేటి చెప్పాలి. అరెస్టుల గురించి చెప్పడానికి పొంగులేటి ఎవరు? వీళ్లు నడిపేది సర్కారా లేక సర్కస్సా?. గొట్టంగాళ్లకు భయపడేది లేదు. మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటులో కాంగ్రెస్ హస్తం ఉంది. మరమ్మతు చేయకపోవడం వెనక ఏదో మతలబు ఉంది. కేసీఆర్‌ను బదనాం చేసేందుకు ఈ అరాచక శక్తులు ఎంతకైనా తెగిస్తాయి. కుంభకోణాలను బయట పెడుతున్నందుకు మమ్మల్ని ఇబ్బంది పెట్టే పనులు చేస్తారు. అయినా ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటాం..'అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# సిపిఎం భూదాన్ పోచంపల్లి మండల కార్యదర్శిగా కొట రామచంద్రారెడ్డి ఎన్నిక



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.6,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండల సిపిఎం కార్యదర్శిగా కొట రామచంద్రారెడ్డి మంగళవారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో నిర్వహించిన మండల 8వ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికైనారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా తెలియజేసినారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి కొట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీ మండల మహాసభలో గత మూడు సంవత్సరాలుగా పార్టీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాల గురించి చర్చించుకొని ఇంకా మండల వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో నిర్వహించే ప్రజా ఉద్యమాల కర్తవ్యాలను రూపొందించామని అన్నారు.మహా సభలు సందర్భంగా గౌరెల్లి భద్రాచలం రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి లేదా ప్రస్తుత బహిరంగ మార్కెట్లో ఉన్న రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని,పిల్లాయిపల్లి కాలువను పూర్తిస్థాయిలో పూర్తిచేసి కాల్వలపై ఆయా గ్రామాల్లో బ్రిడ్జిలను నిర్మాణం చేయాలని,నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టం పరిహారం చెల్లించాలని,సన్న రకం వరి ధాన్యంతో పాటు దొడ్డు రకం వరి ధాన్యానికి కూడా బోనస్ చెల్లించాలని,మూసీ ప్రక్షాళన చేపట్టి విషకాలుష్యాన్ని అరికట్టి ప్రత్యామ్నాయంగా గోదావరి,కృష్ణా జలాలను అందించాలని,ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వాలని,ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలతో పాటు ఇంటి స్థలం లేని పేదలందరికీ 150 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని,మండలంలోని వివిధ గ్రామాల మధ్యన ఉన్న లింకు రోడ్లను వెంటనే పూర్తి చేయాలని,ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులను నడపాలని,అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులు,పెన్షన్స్ ఇవ్వాలని,మండలంలో వివిధ పరిశ్రమల నుండి వెలుబడుతున్న కాలుష్యాన్ని నివారించాలని,స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,మండలంలో పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హత కలిగిన లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వము ప్రకటించిన హామీలను అమలు చేయాలని,మండలంలో ఉన్న భూ పంపిన నిషేధం ఎత్తివేసి ప్రభుత్వ మిగులు భూములను భూమిలేని పేదలకు పంచాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందని అన్నారు.రానున్న కాలంలో ఈ తీర్మానాల అమలు కోసం ప్రజలను సమీకరించి ఉద్యమాలు కొనసాగిస్తామని తెలియజేసినారు.అనంతరం 13 మందితో నూతన మండల కమి టీని ఆరుగురితో కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకున్నారని మండల కార్యదర్శి వర్గ సభ్యులుగా కొట రామచంద్రారెడ్డి,పగిళ్ల లింగారెడ్డి,మంచాల మధు,ప్రసాదం విష్ణు,గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి,కమిటీ సభ్యులుగా నెలికంటి జంగయ్య,కలుకూరి బిక్షపతి,నోముల కృష్ణారెడ్డి,పత్తి బిక్షపతి, కోట అశోక్,సామ జంగారెడ్డి,బోయపల్లి పుష్పలత ఏకగ్రీవంగా ఎన్నికైనారని తెలియజేశారు.

# వలిగొండలో డివైఎఫ్ఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.6,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ద్వితీయ మహాసభలు నవంబర్ 10,11 తేదీలలో వలిగొండ పట్టణ కేంద్రంలోని శివశక్తి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్నాయని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మంద కిరణ్ కుమార్ అన్నారు.బుధవారం బీబీనగర్ పట్టణ కేంద్రంలో మహాసభల కరపత్రం ఆవిష్కరణ నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలో డివైఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలు రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యువతకు అనేక హామీలు ఇచ్చి ఇచ్చిన మాట మీద నిలబడలేక నిరుద్యోగ యువతను మోసం చేయడం మొదటి పనిగా పెట్టుకుందని వారు అన్నారు.మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా పేరుతో యువత ఉపాధి కల్పిస్తామని చెప్పి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అనే మాట ఊసే లేకుండా బిజెపి ప్రభుత్వ పరిపాలన ఉందని వారు అన్నారు.నిరుద్యోగాన్ని,నిరుద్యోగ శాతాన్ని తగ్గించడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందని వారు అన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలు అడపతడప అమలు జరుపుతున్న రంగారెడ్డి జిల్లాలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్ మాత్రం అమలు చేసిన పరిస్థితి లేదని వారు విమర్శించారు.నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ అవలంబించిన విధానాలు అవలంబిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి బిఆర్ఎస్ కు పట్టిన గతే పడుతుంది వారు అన్నారు.ఈ నేపథ్యంలో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తూ ఎప్పటికప్పుడు నిరుద్యోగ విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తూ సేవా కార్యక్రమాల్లో ముందుండే డివైఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు .వీరితోపాటు నాయకులు పబ్బతి యాదగిరి,విష్ణు,ఓవల్ దాస్ సతీష్, బసవ రెడ్డి,గొలనుకొండ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేద ప్రజలకు లబ్ధి చేకూరాలని మండ రాజన్న డిమాండ్ చేశారు.

### ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో క్షేత్రస్థాయిలో పారదర్శకత పాటించిలి.



జనసముద్రం న్యూస్ నవంబర్ 6 మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులైన నిరుపేదలకు లబ్ధి చేకూర్చాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండా రాజన్న, మండల కార్యదర్శి నం బూరి మధు డిమాండ్ చేశారు. ఈరోజు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ధర్నా నిర్వహించి, ఎంపీడీవో గారికి మెమోరాండం సమర్పించనైనది. గతంలో బి. ఆర్.ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో జరిగిన అవకతవకలు జరగకుండా ఉండాలని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీల పేరుతో ఏకపక్షగా ఎంపిక చేయకుండా గ్రామ సభలు నిర్వహించి, ఆ గ్రామసభల్లోనే అర్హులైన నిరుపేద కుటుంబాలను ఎంపిక చేసి పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉన్నదని వారు డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో దుర్వినియోగానికి అనార్హులను అర్హులుగా గుర్తించి ఎంపిక చేస్తే క్షమించరానిదని, నిజమైన లబ్ధిదారులను గ్రామసభల ద్వారానే ,ప్రజల ఆమోదంతో ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేస్తుంది .నిరుపేదలైన అర్హులకు అన్యాయం జరిగితే అసలైన లబ్ధిదారులను సమీకరించి వారికి న్యాయం జరిగేటట్లుగా సిపిఎం పార్టీ ప్రజా పోరాటాలను నిర్వహించి ప్రభుత్వ మెడలు వంచి లబ్ధిదారులకు న్యాయం చేకూర్చుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగిరేకుల నాగేశ్వరరావు, వల్లాల వెంకన్న, ని డికొండ చంటి, పురుషోత్తం, బొబ్బిలి, సైదులు, నరసింహారావు, వెంకట్ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆర్డీఓకి వినతి



జనసముద్రం న్యూస్:(నవంబర్ 6) హుజురాబాద్.కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్డులో గల ఎస్సారెస్పీ ప్రధాన కాలువను ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ బుధవారం హుజూరాబాద్ ఆర్డీఓ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున ఉన్న ఎస్సారెస్పీకి సంబంధించిన ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకొని ఇండ్లు నిర్మాణాలు చేపడుతున్నారని ఇప్పటికే చాలా వరకు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేశారని.ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో యథేచ్ఛగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని పలు నిర్మాణాలు చేపడుతున్నారని అట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని అక్రమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తక్షణమే సదురు నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని లేని పక్షంలో ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ సంబంధిత ఉన్నతాధికారులను సంబంధిత శాఖ మంత్రిని కలుస్తామని కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని అవసరాలకు,వివిధ శాఖల కార్యాలయాలకు కేటాయిస్తే నియోజకవర్గ ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జనసముద్రం న్యూస్ జైపూర్: జైపూర్ మండలంలోని నర్వ ఇందారం గ్రామపంచాయతీల పరిధిలో బుధవారం రోజున చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి నర్వలో సిసి రోడ్ మహిళా భవన్ ఇందారం లో డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గం లో ఐదు మండలాల పరిధిలో పెద్ద ఎత్తున రోడ్లు డ్రైనేజీలు పనులు చేపడుతున్నట్టు అలాగే చెన్నూరు నియోజకవర్గ వ్యాప్తంగా మంచి నీటి కోసం బోర్లు వేపిస్తున్నట్టు రానున్న రోజుల్లో అభివృద్ధిలో చెన్నూరు నియోజకవర్గం అగ్రస్థానంలో ఉండే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్టు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు ఈ కార్యక్రమంలో. జైపూర్ మండలఅధికారులు జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క,ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క

ఖానాపూర్ నియోజకవర్గం నవంబర్ 6 జనసముద్రం న్యూస్ ఆదిలాబాద్: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రచారం చేపట్టింది. రాష్ట్రంలోని ఎస్టీ నియోజకవర్గాలకు తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కను ఇన్చార్జిగా ఏఐసీసీ నియమించింది. ఇందులో భాగంగానే బుధవారం 'అక్కల్కువ' అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి కే.సి.పడవి తరుపున మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క విస్తృత ప్రచారం చేపట్టారు.అస్లీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ అస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రంలో లాగ ప్రజాపాలన అందిస్తామని ఓటర్లకు వివరించారు.



# తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం.

జన సముద్రం న్యూస్,మిర్యాలగూడ, నవంబర్ 6 :బీసీ సభలో పాల్గొన్న తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ యువజన నాయకులు తీవ్రంగా విమర్శలు తెలిపారు. బీసీ సమస్యల గురించి చర్చించడానికి వచ్చిన మల్లన్న సభలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి చివరి ఓసి ఎమ్మెల్యే, ఓసి ముఖ్యమంత్రి అంటూ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ నాయకుల ఆగ్రహానికి కారణమయ్యాయి. ఈ వ్యాఖ్యలపై నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్అజహర్ మాట్లాడుతూ.. మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలు సభ మర్యాదలను కించపరుస్తున్నాయని,బీసీ సమస్యలు, బీసీ కమిషన్ ఏర్పాటు గురించి చర్చించాల్సిన ఈ సభలో వ్యక్తిగత విమర్శలు చేయడం, మంత్రివర్గ విస్తరణలో తనకోసం మంత్రి పదవి కాంక్షతో బీసీ కార్డు వాడుకుని తనకు సహకరించిన నాయకులపై విమర్శలు చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ తెలుపాలని అజహర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు షేక్ సికిందర్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజీవ్,పట్టణ యువజన నాయకులు జాస్తి అమర్,దామరచర్ల యువజన అధ్యక్షుడు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గోలి నరేందర్ రెడ్డి సహకారంతో శివాలయం ఆధీనంలో ఉన్న ప్రహరీ గోడ నిర్మాణం

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి సొంత ఖర్చులతో బీబీనగర్ పట్టణంలోని శివాలయం ఆధీనంలో ఉన్న ఖాళీ స్థలానికి పూర్తిస్థాయిలో ప్రహరీ గోడను నిర్మాణం చేయించి ఇస్తానని హామీ ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా గోలి నరేందర్ రెడ్డిని,వారితోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ ని శివాలయ %ఽ% అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో శుక్లాం గురుస్వామి,అయ్యప్ప సేవా సమితి సభ్యులు కుయ్య రమేష్,మాజీ వార్డు సభ్యులు సామల వేణు,కాసుల వెంకటేష్ గౌడ్,కాసుల మహేష్ గౌడ్,ఆవుల రమేష్,రెడ్డబోయిన మహేష్,పంజాల యాదయ్య గౌడ్,ఆవుల రవి యాదవ్,నాంపల్లి శ్రీధర్, కొలిచెలిమ కృష్ణ,శ్రీనివాస్ చారి,ఆవుల నరసింహ ,అబునాపురం రాజు చారి,ఎర్రోళ్ల బాల్రాజ్,దేవరపుల శ్రీధర్,వంశీ, సాయిబాబా ,రమేష్ ,రెబ్బ వెంకటేష్,నందు,నాయిని రామాంజనేయులు,కొలిచెలిమ సాయికుమార్ శివాలయ అయ్యప్ప సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఈనాడు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా రైస్ మిల్లు లో రోజు వారిగా పని చేసి దీన కూలీలకు వేతనాలు కూలి పెంచాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర

### - ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి రైస్ మిల్లర్లు ని కోరారు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 7 ( నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్ ) హుజూర్ నగర్ ది 06,11,2024 బుధవారం రైస్ మిల్లర్స్ ఏరియా లో దిన కూలీల జనరల్ బాడీ సమావేశం సామల కోటమ్మ చింతల ఎంకమ్మ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా రోషపతి మాట్లాడుతూ రైసుమిల్లర్స్ తో గతంలో చేసుకున్న అగ్రిమెంట్ రెండు సంవత్సరాల అగ్రిమెంట్ డిసెంబర్ 2024 నాటికి పూర్తి అవుతున్నందున తిరిగి అగ్రిమెంట్ చేసుకో నుటకు మిల్లర్స్ అసోసియేషన్ కి డిమాండ్స్ కోరికల పత్రాన్ని ఇవ్వాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది గతంలో ఉన్న కూలి పై 50% పెంచాలని అలవెన్సులు పెంచాలని వీటితోపాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారుఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్ల యూనియన్ నాయకులు జోగి వెంకన్న దిన కూలీల యూనియన్ అధ్యక్షురాలు సాముల కోటమ్మ చింతల వెంకమ్మ మంగమ్మ బుజ్జి స్వరూప నాగమణి సునీత కోటేశ్వరి చంద్రకళ సుజాత రమణ తదితరులు పాల్గొన్నారు ఇట్లు టి ఎన్ టి యు సి హుజూర్నగర్



# ప్రతి ఇంటికి తప్పనిసరిగా స్టిక్కరింగ్ చేయాలీ.

### - కలెక్టర్ పమేలా సత్పతి

జనసముద్రం న్యూస్:(నవంబర్ 6) హుజురాబాద్. ఇంటింటి సర్వేలో భాగంగా చిగురుమామిడి మండలం రేకొండ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మపల్లి గ్రామంలో స్టిక్కరింగ్ ప్రక్రియను కలెక్టర్ పమేలా సత్పతి,అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,ట్రైనీ ఐఏఎస్ అజయ్ యాదవ్ పరిశీలించారు.ప్రతి ఇంటికి తప్పనిసరిగా స్టిక్కరింగ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం జిల్లాలోని తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామపంచాయతీలో ఆరో వార్డులో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.



## టేకుర్తి గ్రామంలో ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే. హౌస్ లిస్టింగ్, స్టికరింగ్ పనిలో నిమగ్నమైన సిబ్బంది.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 6 నవంబర్

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలలో తేదీ 6 నవంబర్ 2024 నుండి అట్టహాసంగా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. దీనిలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే సిబ్బంది (పంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయులు) ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించడం జరిగింది. ఉదయం 8 గంటలకు గ్రామపంచాయతీ సిబ్బంది కుటుంబ సమగ్ర సర్వే ఉంటుందని ప్రకటించడంతో గ్రామంలోని ప్రజలు, కుటుంబ యజమానులు ఇంటి వద్దనే ఉండడం జరిగింది. ఇంటింటి సర్వేలో భాగంగా మొదటి రోజున సిబ్బంది కుటుంబ యజమానులను కలిసి ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, వృత్తి, కులం, ఆదాయం, తదితర అంశాలతో కూడిన ప్రశ్నలు-సమాధానాలు సమాచారం సేకరణ చేశారు. ఈ సమగ్ర కుటుంబ సర్వేలో టేకుర్తి గ్రామ స్పెషల్ ఆఫీసర్ వి.దివ్య, పంచాయతీ కార్యదర్శి ఎస్.సురేష్ ఉపాధ్యాయులు యస్. డానియల్, యం.రాజు, జి. పద్మ తదితరులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి. కరీంనగర్ సైబర్ క్రైమ్ ఏసీపీ నర్సింహా రెడ్డి.

జనసముద్రం న్యూస్:(నవంబర్ 6)

హుజురాబాద్.సైబర్ జాగృతి దివస్ సందర్భంగా కరీంనగర్ భగత్ నగర్ లోని బృందావన్ గార్డెన్ లో బుధవారం రోజు సిటిజెన్ రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ నేరాల పట్ల అవగహన కార్యక్రమం నిర్వహించామని కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఏసీపీ నర్సింహా రెడ్డి తెలిపారు.పలు శాఖల నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగులు దాదాపు 100 మంది వరకు పాల్గొన్నారన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లడుతూ.... ఇటీవల కాలంలో రోజు రోజుకీ పెరిగిపోతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సైబర్ నేరాలు జరిగే తీరుపట్ల అవగాహనా కలిగివుండాలని అన్నారు.చాలా వరకు ప్రజలు అవగాహనారాహిత్యం వల్లే అపరిచితుల ఫోన్ కాల్స్ మెసేజ్ లకు స్పందించి వారి ఖాతాల్లో గల డబ్బును కోల్పోతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్,ఆన్లైన్ నందు జరిగే మోసాలు,వాయిస్ క్లోనింగ్ ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలను ఏమార్చి ఖాతాల్లో గల డబ్బును దొంగిలించే విధానాలపై అవగాహనా కల్పించామన్నారు.వీటిని అడ్డుకోవాలంటే సైబర్ నేరగాళ్లు నిత్యం మారుస్తున్న పంథాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ మాజీ ఎం ఎల్ ఏ మోహన్ రెడ్డి,రిటైర్డ్ మాజీ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్,రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నుండి మోహన్ రెడ్డి ,కేశవ రెడ్డి,రిటైర్డ్ డిఫెన్స్ అధికారి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సరీ సందర్శన

జన సముద్రం జైపూర్: జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో నర్సరీని బుధవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అలాగే నర్సరీలో జరుగుతున్న పనులను పర్యవేక్షించి అధికారులకు పలు సూచన సలహాలు చేశారు వారి వెంట జైపూర్ మండల ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్ ఉపాధి హామీ అధికారులు ఉన్నారు



## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క,ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క

ఖానాపూర్ నియోజకవర్గం నవంబర్ 6 జనసముద్రం న్యూస్

ఆదిలాబాద్: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రచారం చేపట్టింది. రాష్ట్రంలోని ఎస్టీ నియోజకవర్గాలకు తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కను ఇన్చార్జిగా ఏఐసీసీ నియమించింది. ఇందులో భాగంగానే బుధవారం 'అక్కల్కువ' అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి కే.సి.పడవి తరుపున మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క విస్తృత ప్రచారం చేపట్టారు.అస్లీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ అస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రంలో లాగ ప్రజాపాలన అందిస్తామని ఓటర్లకు వివరించారు.

# రాష్ట్ర వర్క్స్ బోర్డ్( సీ.ఈ.వో) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

## మొహమ్మద్ అసదుల్లా గారిని కలిసి వినతి పత్రం సమర్పించిన

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 7 ( నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్ ) ప్రెస్ నోట్ ది. 6.11.2024 ఈరోజు హైదరాబాద్ లో రాష్ట్ర వర్క్స్ బోర్డు కార్యాలయంలో.. టీ.పీ.సీ.సీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాషా,హాజీ అబ్దుల్ మజీద్ సమస్యను వివరిస్తున్న దృశ్యం ..సీ.ఈ.ఓ గారి హామీ త్వరలోనే హుజూర్నగర్ వచ్చి వర్క్స్ బోర్డ్ ఆస్తులను మసీదులను విజిట్ చేస్తా అని హామీ ఇచ్చారు .. అభివృద్ధి ప్రదాత ప్రియతమ నాయకులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సహకారంతో .. హుజూర్నగర్ ఉస్మానియా మసీద్ అభివృద్ధికి కృషి చేయండి.. త్వరలోనే ఉస్మానియా మజీద్ కి ఒక మంచి మేనేజ్మెంట్ కమిటీని మంత్రి ఉత్తమ్ గారి సహకారంతో ఏర్పాటు చేయాలని కోరడం జరి గింది. ప్రతి నెల మసీదులో పనిచేసే ఇమామ్,మౌజన్ ల కు వేతనాలు సక్రమంగా అందటం లేదు దీనితో వారు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .. ముస్లిమ్స్ వి విలువైన కోట్లాది రూపాయల వర్క్స్ ఆస్తులు అన్యాక్రాంతమై ఉన్నాయి. ఆస్తులు కాపాడాలని వాటికి సంబంధించిన న్యాయ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరడం జరిగింది.. మూడు నాలుగు నెలలలో రంజాన్ మాసం ప్రారంభం కాబోతుంది మసీదులలో మౌలిక వసతులు కొరకు తక్షణం పనులు ప్రారంభించండి.. ఈ ఉస్మానియా మసీదులో పేరుకుపోయిన ఆపరీక్షితంగా ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని..లక్షల రూపాయల అద్దెలు మాత్రం తీసుకెళ్తున్నారు కానీ ఆ స్థాయిలో



మసీదు అభివృద్ధి లేదు దీంతో నమాజులకు వచ్చే ముస్లిమ్స్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ..ఈ సమస్యలను పరిష్కరించాలని ఉస్మానియా మసీదును అభివృద్ధి చేయాలని వర్క్స్ బోర్డ్ ఆస్తులను కాపాడాలని వినతి పత్రం ద్వారా మాట్లాడుతూ సమస్యను పూర్తిస్థాయిలో తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మొహమ్మద్ అసదుల్లా (సీ.ఈ.ఓ) గారికి వివరించడం జరిగింది

## న్యాయ విచారణ చేపట్టి శ్వేత పత్రం విడుదల చెయ్యాలి



జనసముద్రం జమ్మికుంట(టౌన్) న్యూస్ ప్రతినిధి :6 నవంబర్ విచారణ చేపట్టి చట్టరీత్యా చర్యలు తీసుకుంటూ రెవెన్యూ, మునిసిపల్, పోలీస్, అటవీ మరియు సంబంధిత శాఖల ద్వారా శ్వేత పత్రం విడుదల చేయాలి. రమాదేవి కుటుంబానికి ప్రాణహాని ఉన్నందున రక్షణ కల్పించాలి.తేదీ 3,4 సెప్టెంబర్ 2022 రోజులలో నిబంధనకు విరుద్ధంగా కరీంనగర్ నగరంలోని 40 డివిజన్ వావిలాలపల్లి ఎస్వీ రెసిడెన్సి ఎదురుగా గుండ్ల హనుమాన్ ఆలయం పక్కన భారీ పేలుళ్లు జరిపినారు. ఈ సంఘటనపై అనేక మంది ఫిర్యాదు చేశారు. దానికి కారకులైన ఒంటెల సుమ, సత్యనారాయణ రెడ్డి వారి అనుచరులు నాటి నుండి నేటి వరకు అనేక విధాలుగా రమాదేవి కుటుంబాన్ని, వేధింపులు, బెదిరింపులు, దౌర్జన్యాలు, ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, ఇంటి హద్దులు చెరిపివేత, వారి అనుచరుల ద్వారా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామంటూ బెదిరింపులు అనేకసార్లు పోలీస్ స్టేషన్కు రావాలంటే వేధింపులు వారికి అనుకూలంగా కొంతమంది అధికారులు బాధ్యతరాహితంగా వ్యవహరిస్తూ నానా విధాలుగా వేధింపులకు బెదిరింపులకు దౌర్జన్యాలకు అక్రమ నిర్మాణాలకు పాల్పడ్డారు. వాటన్నింటిపై స్థానిక పోలీసు నుండి రాష్ట్ర గవర్నర్ వరకు ఎప్పటికప్పుడు అన్ని స్థాయిలలో అనేక ఫిర్యాదులు చేశారు. వాటన్నింటినీ పట్టించుకోకుండా బెదిరిస్తూ చంపుతామంటూ బెదిరించారు. పోలీస్ స్టేషన్కు పిలిచి వేధిస్తూ కేసును వెనక్కి తీసుకోవాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. 9 ఆగస్టు 2024 రోజున ఒంటెల సుమ, ఒంటెల సత్యనారాయణ రెడ్డి పోలీసులు, మహిళలు వారి అనుచరులు రమాదేవి ఇంటి పై దాడి చేసి హతమార్చే ప్రయత్నం చేశారు. ఇంటి ఆవరణంలోకి ప్రవేశించి విలువైన వస్తువులను ధ్వంసం చేసి విలువైన వస్తువులను పత్రాలను తీసుకెళ్లారు. ఇంటి ఆవరణంలో ఉన్న చెట్లను కొట్టేస్తూ, గోడను కూల్చితు మారణయుధాలతో బెదిరిస్తూ బయటికి రారా లంజా కొడుకులారా సావా దెంగుతమ్, చంపేస్తామంటూ బహిరంగంగా హెచ్చరించారు. అదే రోజు మాతో పాటు మరికొందరు పోలీసులకు ఫిర్యాదు చేయగా మరుసటి రోజు సీఐ జాన్ రెడ్డి, ఏసీపి నరేందర్ వారి సిబ్బందితో సందర్శించి ఆధారాలను సేకరించారు. మాకు ఎలాంటి ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వలేదు. రాజీ కుదుర్చుకోవాలని సూచించారు. నాటి నుంచి నేటి వరకు రమాదేవి కుటుంబ సభ్యులపై జరిగిన వేధింపులు బెదిరింపులు, దౌర్జన్యాలు, ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, ఇంటి హద్దులు చెరిపివేత ఇంటి ఆవరణంలో ఉన్న చెట్లను కొట్టివేత అన్నింటిపై విచారణ చేసి వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని మా ఫిర్యాదుకు న్యాయం చేయాలని కోరుచున్నాము.



## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడిగా దగ్గుపాటి బాబురావు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 7 ( నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్ ) సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లోని కౌడిన్య ఫంక్షన్ హాల్ నందు బుధవారం మాల మహానాడు రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరిగినది. ఇట్టి సదస్సుకు మాల మహానాడు జాతీయ రాష్ట్ర ముఖ్య నాయకులు హాజరైనారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వీర్లాల వేణు బలరాం అధ్యక్షతన హుజూర్ నగర్ జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ గా దగ్గుపాటి బాబురావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ జెఎసి సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో మాల ఉపకులాలకు జరుగుతున్న అన్యాయాన్ని ముక్తకంఠంతో ఖండించారు. వర్గీకరణ అంశం పై న్యాయస్థానానికి పార్లమెంటులో చట్టం చేయాలని తెలిసి కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ కులాలతో ఆటలాడుకుంటున్నాయన్నారు. నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి తన వంతుగా నిస్వార్థంగా పనిచేస్తానని తెలియజేశారు. సమావేశానికి వచ్చిన మాల కుల బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎర్రమల రాములు, తాళ్లమల్ల హుస్సేన్, పోతుల జ్ఞానయ్య, నరసింహారావు, బెంజిమెన్ శ్రీను, కోల్లపూడి దయాకర్, రాములు, మాజీ ఎంపీపీ నిర్మల సైదులు, పున్నయ్య, నరేందర్, కామళ్ల క్రాంతి, కోటమ్మ, భిక్షంసావిత్రి, రాములు, అరుణ్. దశరథ, హరీష్, వినోద్, కిషోర్, బాబు, అరుణ్, రాంబాబు, వెంకటేశ్వర్లు, ప్రవీణం, రవి, జాన్, బిక్షం,తదితరులు పాల్గొన్నారు



## నూతన వీసీ కి శుభాకాంక్షలు తెలిపిన ఏఐఎస్ఎఫ్ బృందం

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 6) శాతవాహన యూనివర్సిటీ నూతన వీసీగా నియామకమైన ఉమేష్ కుమార్ ని బుధవారం రోజు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,జిల్లా అధ్యక్ష కార్యదర్శి రామారపు వెంకటేష్, మచ్చ రమేష్ కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. శాతవాహన యూనివర్సిటీ లో విద్యాప్రమాణాలు పెరిగేలా , యూనివర్సిటీ అనుబంధంగా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసేలా కృషి చేయాలని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ మార్చాలని యూనివర్సిటీ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని వీసీనీ కోరడం జరిగిందని వారు తెలిపారు

## వాహనదారుల సంక్షేమమే ధ్యేయంగా.

**- వృత్తితో పాటు సేవా కార్యక్రమాల్లోనూ ముందడుగే**

**- భద్రాద్రివాసుల ఆధారాభిమానాలు చూరగొంటున్న... యంవిఐ సంఘం వెంకట పుల్లయ్య-**

**- "ప్రయాణమనేది మన సమయాన్ని ఆదా చేస్తూ... శ్రమను తగ్గిస్తూ... సౌకర్యవంతంగా గమ్యానికి చేర్చేదిగా ఉండాలని భావిస్తూ... ఆ దిశగా వాహనదారులను, వాహన యజమానులను అనుక్షణం అప్రమత్తం చేస్తూ... వాహనదారుల సంక్షేమమే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్న భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య గురించి 'జన సముద్రం న్యూస్' ప్రత్యేక కథనం.**



జన సముద్రం న్యూస్, నవంబర్ 06 (భద్రాచలం) అధికారులు ఎంతో మంది వస్తుంటారు... పోతుంటారు కానీ వారు చేస్తున్న పనిని అంకిత భావంతో నిర్వహిస్తూ స్థానిక ప్రజల అభిమానాన్ని పొందేవారు మాత్రం కొందరే ఉంటారు. సరిగ్గా ఆ కోవకే వస్తారు.... భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య. తనవిధుల పట్ల కఠినంగా ఉన్నా... తన మనస్సు వెన్న అనే పేరుంది ఆయనకు. వాహనాల ఫిట్నెస్ తనిఖీతో పాటు నూతన ట్రేడ్ సర్టిఫికేట్ల మంజూరు, పునరుద్ధరణ వాహనాల తనిఖీలు నిర్వహించడం, డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు, పునరుద్ధరణ చేయడం, వాహనాలకు ఫిట్నెస్ సరిగ్గా ఉండేలా చర్యలు తీసుకోవడం, వాహనదారులకు రోడ్డుభద్రతా విషయాలపై అవగాహన కల్పించడం వంటివి చేస్తూ ఎన్నో కుటుంబాల క్షేమం కోసం అనునిత్యం పరితపిస్తుంటారు. వాహనం ఫిట్నెస్ బాగుంటనే ప్రయాణాలు మంచిగా సాగుతాయని, వాహనాల ఫిట్నెస్ తో పాటు డ్రైవర్లు, ఆయా వాహనాల యజమానులకు వాహనం నడిపే విషయంలో పూర్తి అవగాహన, బాధ్యత కలిగి ఉండాలని అప్పుడే ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని ఆయన అభిప్రాయ పడుతుంటారు. యంవిఐగా విధులు నిర్వహిస్తూనే మరోపక్క స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లోనూ ముందుండి తన వంతుగా సహాయ సహకారాలుఅందిస్తుంటారు. గతంలో భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్గా సేవలందించి ఉద్యోగ బదిలీల్లో భాగంగాఅశ్వారావుపేట వెళ్ళిన ఆయన మళ్ళీ తిరిగి భద్రాచలం రావడం పట్ల ఈ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం అంటే తన సొంత ఊరుగా, కుటుంబంగా భావిస్తారని ఆయన సన్నిహితులు చెబుతుంటారు.భద్రాద్రి రామయ్య సన్నిధిలో, రామయ్య ఆశీస్సులతో మున్ముందు ఎక్కువ కాలం ఈ ప్రాంతంలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య సేవలందించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.



## బదిలీపై వెళ్లిన పిడి విష్ణువర్ధన్ కు ఘన సన్మానంలి 11సంవత్సరాలుగా పాఠశాలలో సేవలు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 6) సైదాపూర్:కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సోమవారం మోడల్ స్కూల్ లో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేసిన ఉయ్యాల విష్ణువర్ధన్ మానకొండూరుకు బదిలీపై వెళ్లగా బుధవారం మోడల్ స్కూల్ లో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విష్ణువర్ధన్ గత 11సంవత్సరాలుగా ఫిజికల్ డైరెక్టర్ గా పాఠశాలలో పనిచేసే తమ అమూల్యమైన సేవలు అందించారని చెప్పారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పైడిమల్ల సుశీల తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్,మాజీ ఎస్ఎంసి చైర్మన్ అనగోని రమేష్,మోహన్ రావు, పాకాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానంలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

మునగాల, నవంబర్ 6(జన సముద్రం న్యూస్) మండల కేంద్రం శివారులో గల శ్రీహరి హరసుత అయ్యప్ప దేవాలయం ఆవరణలోని అన్నదాన వితరణ కేంద్రంలో బుధవారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో 170మంది అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీను గురుస్వామి తెలిపారు. ఈ అన్నదాన్లాకి మండలంలోని మునగాల గ్రామానికి చెందిన గాయం సత్యనారాయణరెడ్డి - పద్మ దంపతులు, కడారు కాంతయ్య -పద్మ దంపతులు, సూర్యాపేట పట్టణానికి చెందిన రంజాన్బీ, బరాఖతూడెం గ్రామానికి చెందిన కందిబండ సుశీలమ్మ కుమారుడు లక్ష్మరావు -అన్నపూర్ణ దంపతులు సహకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పెంట కొట్టు సురేష్, కొమ్ము ఈదారావు, వల్లోజు వెంకన్నతో పాటు దాతలు గాయం సత్యనారాయణ కడారు కాంతయ్య, కందిబండ లక్ష్మణవు పలువురు అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

# టాప్రా ఆధ్వర్యంలో ఎస్.టి.ఓ.జమ్మికుంట కార్యాలయం ముందు ధర్నా.

### ప్రతి జిల్లాలో వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేయాలి.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 6 నవంబర్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) ఆధ్వర్యంలో జమ్మికుంట శాఖ గరిగె చంద్రయ్య అధ్యక్షతన సబ్ ట్రెజరీ ఆఫీస్ (ఎస్.టి.ఓ) కార్యాలయం ముందు రాష్ట్ర శాఖ ఆదేశానుసారం తమ సమస్యల పరిష్కారం కొరకు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. జమ్మికుంట యస్.టీ.ఓ. కూనమల్ల సుమన్ కుమార్ కు పలు సమస్యలతో కూడిన మెమోరాండం సమర్పించడం జరిగింది. అనంతరం ఇట్టి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న టాప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మరియు గౌరవాధ్యక్షులు కట్ట నాగభూషణాచారి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించాలని, రెండవ పిఆర్సిని ప్రకటించి జూలై 2023 నుండి అమలుపరచాలని ప్రస్తుత ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈపీఎస్ పెన్షనర్లకు పెన్షన్ మంజూరు చేయాలని పెన్షనర్ల కమ్యూనికేషన్ తగ్గింపును 15 సంవత్సరముల నుండి 12 సంవత్సరంలకు కుదించి స్పెషల్ టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేస్తూ పెన్షనర్లకు కూడా ప్రత్యేక తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరారు. ప్రతి జిల్లాలో వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి ఈ.హెచ్.ఎస (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్) అమల్పరుస్తూ గ్రాట్యుటీ 20



లక్షల పెంచుతూ పెన్షనర్లకు మెడికల్ అలవెన్స్ 3000 రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జమ్మికుంట శాఖ గౌరవ అధ్యక్షులు శీలం మల్లేశం, కూతాడి ప్రభాకర్, ఎండి హాసన్, శీలం సారభద్ర స్వామిస్వామి, జె. రామచంద్రం, భోగం రాజయ్య, ఖాజా మొయినుద్దీన్, జె. దేవయ్య తదితరులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాట నిలబెట్టుకున్న వోడితల ప్రణవ్

**హుజురాబాద్ పట్టణంలోని ప్రజలు వాకర్స్ అసోసియేషన్ చిరకాల కోరికనునెరవేర్చారు**

**వాకింగ్ ట్రాక్ కు 10 లక్షలు నిధులు మంజూరు**





(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 6) హుజురాబాద్ పట్టణ ప్రజలకు ఇచ్చిన మాట హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ నిలబెట్టుకున్నారు. ఇటీవల హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ప్రజల వాకర్స్ కోరిక మేరకు వాకర్స్ తో కలిసి మైదానాన్ని ప్రణవ్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు వాకింగ్ ట్రాక్ లేకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించాలని, మైదానానికి గేటు లేకపోవడం వల్ల ఇతర వాహనాలు లోపలికి వస్తున్నాయని దాంతో వాకర్లు, ఇబ్బందులు పడుతున్నారని తెలుపగా వీటన్నిటిని మంత్రి పొన్నం ప్రభాకర్ కు విన్నవించగా ప్రజల వాకర్స్ సమస్యల పరిష్కారం కోసం ప్రణవ్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వం దృష్టి తీసుకువెళ్లగా, ప్రభుత్వం పది లక్షల రూపాయలను మంజూరు చేసిందని ఏడు లక్షలతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం తో పాటు మూడు లక్షలతో గేటు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రణవ్ తెలిపారు. ప్రజల వాకర్స్ సమస్యలు తీర్చినందుకు,వాకర్స్ , పట్టణ ప్రజలు వోడితల ప్రణవ్ కృతజ్ఞతలు తెలిపారు..

# అమరుల ఆశయ సాధనకై పోరాడుదాం న్యూ డెమోక్రసీ

మహబూబాబాద్ జిల్లా జన సముద్రం రిపోర్టర్ గంగారం నవంబర్ 6 నవంబర్ 1నుండి 9వరకు జరుగు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం రోజున గంగారం మండలం కొమాట్లగూడెంలో కామ్రేడ్ గోగెల లక్ష్మన్న . ఈసం జనార్దన్.జనగం నారాయణ పడిదెల శ్రీను.కు%శీ%జా ఎర్రన్న.గంగారం మండల కేంద్రములో అమరుడు కామ్రేడ్ పెద్ద బుర్కా వెంకటాన్న.సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కోతగూడ మండలం మాజీ ఎంపీపీ ఇర్ప బాబూరావు. పునేం లక్ష్మి నారాయణ. పున్నెం రామన్న ల స్తూపాలపై ఎర్ర జెండాలు ఎగురవేసి విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బుర్కా వెంకటయ్య సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మాట్లాడుతూ.భారత విప్లవోద్యమంలో భూమి కోసం భుక్తి కోసం దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరులైనారు అని అందులో భాగమే గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ఏజెన్సీ ఆదివాసీ మారుమూల ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో భాగ స్వాములై వారి చివరి శ్వాస వరకు ప్రజల కోసం పనిచేసి అమరులూ అయ్యారని అన్నారు.ఈ కార్యక్రమం లో ఈక రవికుమార్. ఈసం కాంతారావు.పెద్ద స్వామి. సమ్మయ్య. నరేష్ .కొమిరెల్లి. మల్లయ్య. జనగం వెంకన్న. మేడ సమ్మక్క.లక్ష్మి జనార్ధన్. మధుకర్ .పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలి.

**అన్ని రకాల ధాన్యముకు ప్రకటించిన 500 రూపాయలు బోనస్ ఇవ్వాలి**

**రాష్ట్ర ప్రభుత్వం అట్టసంఘ ప్రారంభించిన ఐకెపి సెంటర్లు ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు**




మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్ కలకోవ గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ మహాసభలు సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లూరు నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అట్టాసంగా ప్రారంభించిన ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడమే తప్ప ధాన్యం కొనుగోలను ప్రారంభించలేదని ఇప్పటికే రైతులు పండించిన పంట చేతికి వచ్చిన పంట కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదని సెంటర్లలో ధాన్యం ఆరబోసి ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సన్న వడ్ల కు మాత్రమే వస్తానని చెప్పటం సరైనది కాదని అన్ని రకాల వడ్లకు ధాన్యముకు ప్రకటించిన విధంగానే బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చి ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అమ్ముతున్నారనిఅన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ పాలనలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చారు ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచారని కార్మికుల పై పని భారం పెంచేందుకు పెంచు తున్నారని అన్నారు.భవిష్యత్తులో జరగబోయే ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు వీరబోయిన వెంకన్న, ఎస్కే సైదా, జె విజయలక్ష్మి, బచ్చలకూర స్వరాజ్యం, స్టాలిన్ రెడ్డి, బోళ్ల కృష్ణారెడ్డి,వెంకట కోటమ్మ, వెంకటాద్రి, పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, గురవయ్య, అనంతరం గ్రామ కన్వీనర్ సురభి వెంకటనారాయణ నూతన గ్రామ శాఖ కార్యదర్శిలుగా కాసాని ముత్తయ్య, మండవ శాంతి, పడిసిరి నరసింహారావు, వెంకట కోటమ్మ. ఎన్నుకోవడం కోడం జరిగినది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి శిరీష

మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్ మునగాల మండల ప్రత్యేక అధికారి శిరీష మండలంలోని బరాకత్ గూడెంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులందరూ సన్న రకాల వడ్లను ప్రభుత్వము ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దతు ధరతో పాటుగా ప్రభుత్వం అందించే 500 రూపాయల బోనస్ ని కూడా పొందాలని సూచించారు మండల వ్యాప్తంగా 8 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని అందులో ఏడు కేంద్రాలలో ఆకుపాముల, బరాకత గూడెం, మునగాల, విజయ రాఘవపురం, గణపవరం, నేలమర్రి, నరసింహుల గూడెం, గ్రామాలలోని కేంద్రాలలో సన్న వడ్లను కొనుగోలు చేస్తారని తాడ్వాయి స్టేజ్ దగ్గర గల కొనుగోలు కేంద్రంలో దొడ్డు రకం వడ్లను మాత్రమే కొనుగోలు చేస్తారని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో దీనదయల్, మండల వ్యవసాయ అధికారి బి రాజు, ఏపీఓ శైలజ, సహకార సంఘం సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ, రైతులు పాల్గొన్నారు





## ఏజెన్సీ ప్రాంతాలలో ఉచిత కంటి పరీక్ష కేంద్రాలను నిర్వహిస్తున్న శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 6

మానుకోట జిల్లా కంబాలపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ, ఏజెన్సీ ప్రాంతమైన మోట్లతండా నూతన గ్రామపంచాయతీ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరమును నిర్వహించిన శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ సిబ్బంది క్యాంపు నిర్వహించి, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ విద్యార్థినీ విద్యార్థులకు మాజీ సర్పంచ్ సుమన్ నాయక్ ఆధ్వర్యంలో బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా కేంద్రం తాసిల్దార్ ఆఫీస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు ఉచిత ఆపరేషన్లు, ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి పేదలకు, వృద్ధులకు అందుబాటులో ఉండే విధంగా, ఆపరేషన్ చేస్తూ ఈ కాలంలో అన్ని తామై ప్రతి ఒక్క రోగిగ్రస్తులను తమ కుటుంబంగా భావించి, ఉచితంగా క్యాట్రాక్ కంటి ఆపరేషన్లు చేసి పంపిస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సుమన్ నాయక్ మాట్లాడుతూ మా ఏజెన్సీ ప్రాంతాలలో ఇలాంటి క్యాంపులు నిర్వహించినందుకు శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారికి ధన్యవాదాలు. మా మోట్లతండా గ్రామపంచాయతీలో క్యాంపు పెట్టడం కాకుండా అంగన్వాడీ విద్యార్థినీ విద్యార్థులకు, ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు బిస్కెట్లు న్యూట్రిషన్ కిడ్స్ పంపిణీ చేయడంతో విద్యార్థులు సంతోషంగా తీసుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఉచిత కంటి పరీక్ష కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ లయన్ డాక్టర్ రొయ్యూరు సురేష్, సెక్రటరీ లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, కంటి సహాయ వైద్యులు ఆంగోతు అఖిల్ నాయక్, శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ మేనేజర్ ధారావత్ బాలునాయక్, మోట్ల తండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సుమన్ నాయక్, కారోబారి వెంకట్ రెడ్డి, శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ పి ఆర్ ఓ భూక్యా మోహన్ నాయక్, గ్రామ పెద్దలు, మోట్ల తండా గ్రామ ప్రజలు, ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాచర్ల ఆర్టీసీ గ్యారేజీ నందు జరిగిన "ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ "



జనసముద్రం న్యూస్, నవంబర్ 6, మాచర్ల. 6-11-24 తేదీ అనగా బుధవారం మాచర్ల డిపో పరిధిలోని ఆర్టీసీ గ్యారేజి నందు "ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ" నిర్వహించి అందులో అక్టోబర్ - 2024 నెలలో ఒక లీటరుకు 6.00 కన్నా ఎక్కువ కేఎంపీఎల్ తెచ్చిన డ్రైవర్ సోదరులను సన్మానించడం జరిగింది. ఈ సభ లో డిపో మేనేజర్ బత్తుల రామస్వామి తో పాటు ఎంఎఫ్ వలి, మిగిలిన సూపర్వైజర్ లు , డ్రైవర్ లు యస్.యస్.రెడ్డి (స్టాఫ్ నెం:725643, కెఎంపిఎల్ 6.65), యం.ఎస్.రెడ్డి (స్టాఫ్ నెం:726607, కెఎంపిఎల్ 6.58), కె.ఆర్.కె.రావ్(స్టాఫ్ నెం:728424, కెఎంపిఎల్ 6.22), పి.సిహెచ్.కె.రావు(స్టాఫ్ నెం:729303, కెఎంపీఎల్ 6.18) యస్.యస్.రెడ్డి(స్టాఫ్ నెం : 726545, కెఎంపిఎల్ : 6.14), జె.యం.ఎల్.నాయక్(స్టాఫ్ నెం:727832, కెఎంపీఎల్ 6.09), బి.లాలయ్య(స్టాఫ్ నెం:727377, కెఎంపీఎల్ 6.06), కె.రవి(స్టాఫ్ నెం:728465, కెఎంపీఎల్ 6.04), ఎస్.కె.హెచ్.సాహెబ్(స్టాఫ్ నెం:727464, కెఎంపీఎల్ 6.02) మరియు కొంతమంది ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

### కార్తీక బుధవారం సందర్భంగా సత్తి వీరెడ్డి జ్ఞాపకార్థం వారి భార్య భాగ్యవతి మరియు తాడి సత్తిరెడ్డి శ్రీమతి సుబ్బలక్ష్మి దాతలుచే స్వాములు కి అన్నదానం





జనసముద్రం న్యూస్: బిక్కవోలు,నవంబర్:06 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.. 12వరోజు మాలధారణ చేసిన స్వాములు కి కార్తీక సోమవారం సందర్భంగా సత్తి వీరెడ్డి గారి జ్ఞాపకార్థం వారి భార్య భాగ్యవతి వారి కుటుంబ సభ్యులు మరో దాత తాడి సత్తిరెడ్డి శ్రీమతి సుబ్బలక్ష్మి దంపతులు ఇరు కుటుంబాలు కలిసి భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు మరియు ఇరు కుటుంబ సభ్యులు వారి బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు..




## ఏపీలో 108, 104 సర్వీసుల నుంచి 'అరబిందో' ఔట్!

జనసముద్రంన్యూస్, నవంబర్ 6, అమరావతి.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 108 (అత్యవసర వైద్యం), 104 (సంచార వైద్యం) సర్వీసుల నిర్వహణ బాధ్యతల నుంచి అరబిందో సంస్థ వైదొలిగే అవకాశాలు ఉన్నాయి. ఈ రెండు సర్వీసుల పనితీరు ఘోరంగా ఉందంటూ ఎన్డీయే ప్రభుత్వానికి పెద్దసంఖ్యలో ఫిర్యాదులు అందాయి. నిర్వహణ దారుణంగా ఉందని నిఘా సంస్థలూ ప్రభుత్వానికి నివేదించాయి. బాధ్యతల నుంచి తమకు తాముగా తప్పుకోవాలని లేదంటే తనకు ఉన్న అధికారాల్ని అనుసరించి కఠిన చర్యలు తీసుకుంటామని అరబిందో యాజమాన్యానికి స్పష్టం చేసింది.



## గురజాల నూతన డిఎస్పీ జగదీష్ ని కలిసిన యాగంటి

జనసముద్రం న్యూస్, నవంబర్ 6, గురజాల, పలనాడు జిల్లా.

గురజాల సబ్ డివిజన్ కి నూతనంగా వచ్చిన డిఎస్పీ జగదీష్ ని మాచర్ల టీడీపీ సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



## కొండాలమ్మ తల్లి హుండీలను లెక్కింపులు




జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.06. గుడ్లవల్లేరు మండలం , వేమవరం గ్రామం లోవేంచేసి యున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానమునకు భక్తులు సమర్పించిన కానుకలు మ్రొక్కుబడులు హుండీలను బుధవారం ఉదయం.గం" 09.00.లకు శ్రీ తనిఖీదారు, దేవదాయ, ధర్మదాయశాఖ మచిలీపట్నం వారి పర్యవేక్షణలో, లెక్కించునారు మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు, పరిసర ప్రాంతాల నుంచి విచ్చేసిన సేవకులు, భక్తులు, ఇండియన్ బ్యాంకు వడ్లమన్నాడు బ్రాంచ్ సిబ్బంది మరియు రెవెన్యూ అధికారులు, పోలీస్ వారు సుమారు 100 మంది సమక్షములో తెరచి లెక్కించగా, రూ.19,22,105/-లు నోట్లు రూపంలోను , రూ.1,35,152/-లు నాణెములు రూపంలోను మొత్తము రూ.20,57.257/-లు ఆదాయం వచ్చినది. సదరు మొత్తము 43 రోజులలో వచ్చినదని ఆలయ కార్యనిర్వ హణాధికారి ఆకుల కొండల రావు తెలియపరచినారు




## రీసర్వే లో భూ సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని చిట్లూరులో నిర్వహించిన తాసిల్దార్

రామాపురం రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 6

రామాపురం మండలం చిత్తూరు గ్రామంలో తాసిల్దార్ అధ్యక్షతన రీ సర్వేలో భూ సమస్యల తప్పులను, ఆన్లైన్ సమస్యలను భూమి దగ్గరకే సర్వేయర్లు వచ్చి సమస్యలను కరిస్తామని తాసిల్దార్ రామాంజనేయులు రైతుల దగ్గర నుంచి అర్జీలు తీసుకున్నారు చిట్లూరు గ్రామ సచివాలయంలో బుధవారం రి సర్వే పై గ్రామసభలో గాలివీటి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 5114.76 ఎకరాల భూమి సర్వే సమయంలో తమ భూమి కొలతలు తక్కువ ఉన్న మరొకరి భూమిని ఒకరి భూమి మరొకరికి మారి ఉన్న గ్రామసభకు తీసుకురావాలన్నారు రి సర్వేలో తమ భూమి తక్కువ చూపించారని మరో ఒకరికి పోయిందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అలాంటి సమస్యల పరిష్కారానికి గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు భూ సమస్యలు ఉన్నవారు గ్రామసభలో ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో రామాపురం మండలం తాసిల్దార్ గారు డిప్యూటీ తాసిల్దారు గారు ఆర్ ఐ విఆర్వోలు సర్వేర్లు మండల తెలుగుదేశం నాయకులు దేవదర్శన్ రెడ్డి గ రామకృష్ణ గౌడ్ పార్లమెంట్ కార్యదర్శి తుమ్మల ఓబులేష్ రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు జరిగింది



## నాగార్జున కొండ ను సందర్శించిన శ్రీలంక దేశస్తులు.

విజయపురిసౌత్: జనసముద్రం న్యూస్, నవంబర్ 6.

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండను బుధవారం 50 మంది శ్రీలంక దేశస్తులు బృందం సందర్శించింది.స్థానిక లాంచీ స్టేషన్ నుంచి శాంతిసిరి లాంచీలో వారు కొండకు చేరుకొన్నారు.కొండలోని మ్యూజియంలో ఉన్న బుద్దిని ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టి కుండలు,9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహాస్తూపం,అశ్వమేధ శాల,స్నానాల గట్టు, బోది వృక్షం చూసి తన్మయం చెందారు.నాగార్జున సాగర్ ప్రాముఖ్యత గురించి పర్యాటక శాఖ ఉద్యోగులు శ్రీలంక దేశస్తులకు వివరించారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పూర్తయ్యేనాటికి ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ నవంబర్ 06: ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పూర్తయ్యేనాటికి ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం కీసర మండలం లోని రాంపల్లి దాయర, గోధుమకుంట, శామీకర్ పేట్ లోని అంతాయిపల్లి లలో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తాతో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సర్వే పూర్తయ్యేనాటికి ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని ఎంపిడిఓ లకు సూచించారు. ఇక్కడ ఇళ్లు ఉండి, ఇతర జిల్లాలలో నివాసముంటున్న వారు స్వచ్ఛంధంగా ఎక్కడైన ఒక చోట మాత్రమే వారి వివరాలు నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్యుమరేటర్లకు అవసరమైనచో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని నోడల్ అధికారులకు సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను భద్రపరిచేందుకు అవసరమైన ఫైల్ ఫోల్డర్లను, బ్యాగులను ఎన్యుమరేటర్లకు అందించాలను సూచించారు. కలెక్టరు ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి, సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని, మీకు ఎన్ని ఇండ్లు కేటాయించారని సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో తదుపరి వివరాలను సేకరించేటప్పుడు కుటుంబయ జమానులు వారి వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను ఎన్యుమరేటర్లకు చూపించేలా



తెలపాలన్నారు. సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు హాజరవుతున్నారా అని ఎంపిడిఓ గ్యాం నాయక్ ను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో ఇంటి యజమానుల వివరాలను కలెక్టరు నేరుగా అడిగి తెలుసుకొని, స్టిక్కర్ అతికించారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్సీ డెవలప్ మెంట్ ఆఫీసర్ వినోద్ కుమార్, కీసర ఎంపిడిఓ గీన్యా నాయక్, నోడల్ ఆఫీసర్ సుకీర్తీ, తహసీల్దారు అశోక్ కుమార్, శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డి, తూంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకట గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛను హరింపచేయడం అప్రజాస్వామికం

**ప్రజాస్వామ్యంలో సమాధానం చెప్పాలే కానీ కేసులతో భయబ్రాంతులకు గురిచేయడం మంచి పద్ధతి కాదు**

**వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**



రాయచోటి ၁ జనసముద్రం న్యూస్ నవంబర్,6

స్వేచ్ఛను హరింపచేయడం అప్రజాస్వామికమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రశ్నించే తత్వమనేది ప్రజాస్వామ్యంలో ముఖ్యఘట్ట మన్నారు. లోపాలను ఎత్తిచూపడం,ఎన్నికల హామీలు అడగడం, దుష్ప్రచారాన్ని ఖండించడం ఇవన్నీ కూడా ప్రతిపక్ష పార్టీలకు ఒక హక్కు అని అన్నారు.ఆ హక్కును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషియల్ మీడియా ద్వారా చేస్తుంటే..ఇప్పుడు చేయకూడదని భయబ్రాంతులకు గురిచేసి వ్యక్తిగతంగా బెదిరించడం, పోలీసులు కేసులు నమోదు చేస్తుండడం, అరెస్టులు చేస్తుండడం సరైన పరిణామం కాదన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కార్యకర్తలు, సోషియల్ మీడియా సైనికులుకు, నాయకులుకు,శ్రేణులకు ఎల్లవేళలా తోడుంటామన్నారు. నేడు టివి చానళ్లలో ,దిన పత్రికలలో కానీ వాస్తవాలు లేకపోయినా, వివరణలు తీసు కోకుం డా ఎన్నోన్నో వార్తలు ప్రచురిస్తున్నారన్నారు. ఈ రోజు ఎల్లోమీడియాకు సంబంధించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపైన, నేతలపైన వ్యక్తిగత విషయాలలో కానీ, జరగని విషయాలను జరిగినట్లుగా ఊహించి వైఎస్ఆర్ సిపి అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డిపైన కానీ, నియోజక వర్గ నేతలపైన ఎన్నోన్నో కుట్రపూరితంగా తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారన్నారు.ఆ తప్పులు కనపడలేదా అని ఆయన ప్రశించారు.తాము కూడా మా పార్టీ సోసియల్ మీడియా వారికి చెప్పాం.. చెపుతున్నామని మహిళల జోలికి కానీ, అవాస్తవాల జోలికి వెళ్ళొద్దని సూచించామ న్నారు. తప్పుడు ప్రచారాలను చేస్తున్న వారిపై మా వారు వాస్తవాలతో సమాధా నాలు చెప్పే రీతిలో కౌంటర్ ఇస్తే కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.తప్పుడు చేసిన వారిని మందలించ కుండా, ప్రశ్నించిన వారిపైనే కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పరిశీలన చేయమని, రాజ్యాంగంలో కల్పించిన హక్కులపై ఆలోచనలు చేయమని ఆయన పోలీసు అధికారులను కోరారు. సోషియల్ మీడియా హనుమంతురెడ్డి ని తక్షణమే విడుదల చేయాలి... గాలివీడు మండలం అరవీడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సిపి సోషియల్ మీడియా కు చెందిన కె హనుమంతురెడ్డి ని బుధవారం తెల్లవారుజామున పోలీసులు అదుపులోకి తీసుకున్నారని అతనిని తక్షణమే విడుదల చేయాలని అధికారులను శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయంపై పోలీసు అధికారులతో కూడా తాను మాట్లాడడం జరిగిందన్నారు.ప్రభుత్వం అన్నాక సంయమనం తో సమాధానం చెప్పే రీతిలో ఉండాలే కానీ కక్ష్యపూరిత చర్యలకు దిగగూడదని, ఇలాంటి పరిణామాలు మంచివి కావని ఆయన హితవు పలికారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, సోషియల్ మీడియా యోధులకు ఎల్లవేళలా తాము అండగా ఉంటామని శ్రీకాంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.



## అయ్యప్ప స్వాములకు మకర జ్యోతి వరకు అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభం

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 6 మండల పరిధిలోని గద్దగుండ్ల రాచపల్లి వద్ద వెలసిన నామాలగుట్ట లక్ష్మివెంకటేశ్వర స్వామి , అయ్యప్ప స్వామి ఆలయం వద్ద అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నేడు అనగా బుధవారం మధ్యాహ్నం 12:30 గంటలకు అన్న ప్రసాద కార్యక్రమం మొదలుకొని మకర జ్యోతి వరకు ఇప్పటినుండి ప్రతిరోజు మధ్యాహ్నం , సాయంత్రం అన్న ప్రసాద కార్యక్రమాలు జరుగును. కావున అయ్యప్పస్వామి మాలాదారులు , అయ్యప్ప స్వామి భక్తులు అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు కోరారు ఈ అన్న ప్రసాద కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్క దాతకు ధన్యవాదాలు తెలియజేశారు అలాగే దాతలు ఎవరైనా ఉంటే వారిని సంప్రదించాల్సిందిగా పేర్కొన్నారు



## మలేరియా పై జాగ్రత్తలు అవసరం

జన సముద్రం న్యూస్ రెంటచింతల. నవంబర్ 6. మలేరియా టెస్ట్ పై పూర్తిస్థాయి జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా మలేరియా నివారణ అధికారి రవి రత్నాకర్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి మలేరియా ల్యాబ్ లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా టెస్టుల గురించి మలేరియా ల్యాబ్ లోని టెక్నీషియన్ ని అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు ఎన్ని రకాలు చేస్తున్నారు? అలాగే రిపోర్టు ఎప్పుడు ఇస్తున్నారని ప్రశ్నించి మలేరియా పరీక్షలు పూర్తి స్థాయి జాగ్రత్తగా చేయాలని సూచించారు. మండలంలో మలేరియా స్థితిగతులపై వైద్యాధికారితో చర్చించారు. మలేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్య సిబ్బంది చేపట్టాల్సిన చర్యలను వివరించారు. అలాగే మలేరియా నిర్ధారణ, నిర్మూలనకు హెల్త్ అసిస్టెంట్లు, ల్యాబ్ టెక్నీషియన్లు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. వైద్య ఆరోగ్య, మలేరియా విభాగం పనితీరు మరింత మెరుగుపరిచేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో సిబ్బంది ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ హేమ,మలేరియా సూపర్వైజర్ అంకమరావు, రమాదేవి, ఆంజనేయులు, కోటేశ్వరరావు, లక్ష్మీ ప్రసన్న, మహేష్ తదితర పాల్గొన్నారు.



## పలు వార్డులలో "టీడీపీ సభ్యత్వం నమోదు"చేయిస్తున్న టీడీపీ సీనియర్ నాయకులు

### -ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు, కార్యకర్తలు

జనసముద్రం న్యూస్ నవంబర్ 06 ( పామిడి )

గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు పామిడి ఇన్చార్జి, గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణం 13వ వార్డు నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ ఒక్క రోజులో 13వ వార్డు సభ్యులు స్వచ్ఛందంగా సహకరించి 261 సభ్యత్వాలు నమోదు చేయించుకోవడం నిజంగా మెచ్చుకోదగ్గ విషయం అలాగే పామిడి పట్టణంలో ఉన్న 20 వార్డులు కూడా స్వచ్ఛందంగా సహకరించి అక్కడ ఉన్న నాయకులు ఇంకా ఎక్కువగా సభ్యత్వాలు నమోదు చేయించాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొల్లు శ్రీనివాస రెడ్డి, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్న కుమార్, మాజీ టౌన్ కన్వీనర్ బొమ్మ మోహన్, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి పసుల శ్రీరాములు, బొల్లు గోవర్ధన్ రెడ్డి, భాస్కర్, సురేష్, చిరంజీవి, పురుషోత్తం, శివ అభిరామ్, జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సుండుపల్లి విలేకరులపై జులుం సుండుపల్లి ఎస్సై శ్రీనివాసులు

### సుండుపల్లి తరుణం విలేకరి అరెస్ట్.

### పోగొట్టుకున్న సర్టిఫికెట్ యాడ్ వేసినందుకు తరుణం విలేకరి అరెస్ట్

సుండుపల్లి – జనసముద్రం దినపత్రిక నవంబర్ 6

సర్టిఫికెట్స్ పోగొట్టుకున్న బాధితుడు సర్టిఫికెట్ కోసం పేపర్ నందు యాడ్ వేస్తే.. నీ పేపరు చెల్లదు నీ మీద కేసు నమోదు చేస్తానంటూ తరుణం విలేకరిని బెదిరించి పోలీస్ స్టేషన్కు రమ్మని వేధింపులకు పాల్పడుతున్న సుండుపల్లి ఎస్సై శ్రీనివాసులు ఈ విషయం పైన ఎస్పీ ని కలవాలని నిర్ణయం తీసుకున్న విలేకరులు

# విద్యార్థి నాయకుడు నాగరాజు కు డాక్టరేట్ ప్రకటించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం.

మునగాల ప్రతినిధి జనసముద్రం న్యూస్

మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, ఉస్మానియా విద్యార్థి నాయకుడు సోమపంగు నాగరాజు అలియాస్ (నాగేంద్రబాబు) కు ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో.. పబ్లిక్ మరియు ప్రైవేట్ రంగ బ్యాంకుల ఉద్యోగిపై వృత్తిపరమైన ఒత్తిడి ప్రభావం పనితీరు – ఎంపిక యొక్క తులనాత్మక అధ్యయనం. అనే అంశంపై సీనియర్ ప్రొఫెసర్ డి శ్రీరాములు పర్యవేక్షణలో పి ఎచ్ డి థీసీస్ సమర్పించినందుకు గాను డాక్టరేట్ ప్రకటిస్తున్నట్లు ఓయు ఒక ప్రకటన విడుదల చేసింది. సూర్యాపేట జిల్లా మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన నాగరాజు చిన్నతనం నుంచి విద్యార్థి, సామాజిక ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అడుగుపెట్టి, 2009 జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొనడం జరిగింది. అంతేకాక ఉస్మానియా వేదికగా జరిగిన అనేక విద్యార్థి, సామాజిక ఉద్యమాలలో చురుకుగా, పాల్గొన్నారు. పరిశోధక విద్యార్థుల ఫెలోషిప్ల కోసం రాష్ట్రం లో పెద్ద ఎత్తున ఉద్యమం చేయడం జరిగింది.. వైఎస్ షర్మిల స్థాపించిన





వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడుగా పనిచేసిన నాగరాజు. %యూరాజ% పేపర్ లీకేజీ, విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై రాజులేని పోరాటం చేశారు నాగరాజు ఎప్పుడు తను చదువును నిర్లక్ష్యం చేయలేదు ఉద్యమాలతో పాటు తన చదువును సమన్వయ పరచుకుంటూ ఈ రోజు డాక్టరేట్ డిగ్రీ సాధించటం గొప్ప విషయంగా తోటి విద్యార్థులు కొనియడుతున్నారు. నాగరాజు కు డాక్టర్ డిగ్రీ రావడం పట్ల పలువురు ప్రొఫెసర్లు విద్యార్థి నాయకులు, స్నేహితులు కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## నవంబర్ 30 నుండి డిసెంబర్ 4 వరకు పల్నాటి వీరుల కొణతల ఉత్సవాలు

## తేదీలను ప్రకటించిన పల్నాటి వీరాచారా పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ



జనసముద్రం న్యూస్, నవంబర్ 6,

కారంపూడి, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం. పలనాటి వీరుల కొణతల మహోత్సవములు నవంబర్ నెలలో ప్రారంభం అవుతాయి అని కారంపూడి పల్నాటి వీరాచార పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ అయ్యవారు ఆదివారం తెలిపారు. కార్తీక అమావాస్య రోజున కారంపూడి వీర్లగుడి ప్రాంగణంలో వీరుల మహోత్సవాలు ప్రారంభం అవుతాయని, ఈ ఉత్సవాలు 5 రోజుల పాటు జరుగుతాయని పీఠాధిపతి తెలిపారు. ఈ సందర్బంగా 5 రోజుల పాటు జరిగే ఉత్సవాల తేదీలను ఈ సందర్బంగా ప్రకటించారు. అవి...

నవంబర్ 30 శనివారం రాచగావు, డిసెంబర్ 1 ఆదివారం రాయబారం, డిసెంబర్ 2 సోమవారం మందపోరు, డిసెంబర్ 3 మంగళవారం కోడిపోరు, డిసెంబర్ 4 బుధవారం కల్లిపాడు పేర్లతో ఉత్సవాలు జరుగుతాయి అని పీఠాధిపతి తెలిపారు. ఉత్సవాలలో 3వ రోజు అయిన మందపోరు కార్యక్రమన్ని పురస్కరించుకొని అలనాడు బ్రహ్మనాయుడు ఏర్పాటు చేసిన చాపంతి భోజనాలు (చాపకుడు) కార్యక్రమం కూడా నిర్వహించటం జరుగుతుందని పలనాటి పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ అయ్యావారు, పలనాటి వీరాచారపీఠం నిర్వాహకులు బొగ్గరం విజయ్ కుమార్ తెలిపారు.

# వరిపంట లో జాగ్రత్తలు తీసుకోవాలి. ఏవో నిర్మలాదేవి

పుల్లల చెరువు,నవంబర్ 6 (జనసముద్రం న్యూస్) వరి పంట లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో నిర్మలాదేవి అన్నారు.మండలంలోని మానేపల్లి,తెల్లగట్ల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయాధికారిని నిర్మలాదేవి మాట్లాడుతూ,వరి పంట కంకి వేసే దశలో ఉన్నందున 25కేజీలయూరియా,15కేజీలపోటాష్ ను వేసినందువలన దిగుబడి పెరగడమే కాకుండా గింజ నాణ్యత కూడా అధికమవుతుందన్నారు.అక్కడక్కడ వరి లో అగ్గితెగులు ఉన్నందున దీని నివారణకు టేబుకొనజోల్1ఎంఎల్ లీటర్ నీటికి,లేదా ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాముల లీటర్ నీటికి



పిచికారీ చేయాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,వివిఏ కొండా నాయక్,రైతులు పాల్గొన్నారు.

# డిప్యూటీ డీఈవో కు సన్మానం



పుల్లల చెరువు,నవంబర్ 6 ( జనసముద్రం న్యూస్) మార్కాపురం డిప్యూటీ డీఈవో శామ్యూల్ జాన్ ను పుల్లల చెరువు హైస్కూల్,ఉపాధ్యాయులు,వెలుగు ఏపీఎం నూనె.వెంకటయ్య,నాయుడుపాలెం ఎంపిటిసి పెద్దిటి. వెంగయ్య,ఎంఈవో కార్యాలయ సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించారు.పుల్లల చెరువు ఎంఈవో1 గా ఉన్న శామ్యూల్ జాన్ ను మార్కాపురం డిప్యూటీ డీఈవో గా ఉన్నతాధికారులు నియమించారు.డిప్యూటీ డీఈవోగా మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.డిప్యూటీ డీఈవో శామ్యూల్ జాన్ ను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

## మంతరాజు పురం సాండ్ రీచ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

పెనగలూరు, జనసముద్రం న్యూస్ నవంబర్ 6: పెనగలూరు మండలం కోమంతరాజుపురం సాండ్ రీచ్ ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, సాండ్ రీచ్ నుంచి ఎన్ని టన్నుల ఇసుకను తరలిస్తున్నారు, ఏ విధంగా తరలిస్తున్నారు, తదితర ప్రశ్నలను ఆర్డిఓను, డిప్యూటీ తాసిల్దార్ ను, వీఆర్వోను, అడిగి తెలుసుకున్నారు. మండలానికి తగినంత ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. జిల్లాలో ఉచిత ఇసుక పాలసీ పక్కాగా అమలు అవ్వాలని, ప్రజలందరికీ ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రజలకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తే



కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ఈ తనిఖీ లో రాజంపేట ఇన్చార్జి ఆర్డిఓ లీలారాణి, పెనగలూరు మండల డిప్యూటీ తాసిల్దార్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు

# కుల గణన సర్వేకు సహకరించాలి : ఆర్డిఓ రమాదేవి



జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట్ మండలం, మెదక్ జిల్లా: గ్రామాలలో చేపడుతున్న కుల గణన సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆర్డీవో రమాదేవి సూచించారు. బుధవారం చిన్న శంకరంపేట పట్టణంలో కులగణన సర్వేను ఆమె పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వేకు వచ్చిన అధికారులకు ఇంటి యజమాని ఆధార్ కార్డు, రేషన్ కార్డు, వ్యవసాయ పొలాల వివరాలను అందించాలన్నారు. అధికారులెవరు ఫోటోలు తీసుకోరని, సర్వేకు సహకరించాలని కోరారు. అలాగే చందంపేటలో డిఎల్పిఓ సురేష్ బాబు సర్వేను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎమ్మార్వో మన్నన్, ఎంపీడీవో దామోదర్ లు పాల్గొన్నారు.

# విప్లవ విద్యార్థి అమరవీరులకు విప్లవ జోహార్లు.

## పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పొదపంగి నాగరాజు.

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ నవంబర్ 6

మహబూబాబాద్ జిల్లాలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పి డి ఎస్ యు ) ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలికల కళాశాలలో జిల్లా అధ్యక్షుడు మాధారపు నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూ... విప్లవ విద్యార్థి ఉద్యమ గమనంలో అనేకమంది విప్లవ విద్యార్థి రత్నాలు అమరులయ్యారు. కామ్రేడ్ జార్జి రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా అమరత్వం పొందిన తొలినాళ్లలో ప్రగతిల భావజాల వ్యాప్తి కొరకు ముందుకు వచ్చిన కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ పిడిఎస్యును స్థాపించిన తొలి కాలంలోనే ఎమర్జెన్సీ రోజుల్లో 1975 నవంబర్ 5న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు తాలూకా చీకటి గండ్ల అడవుల్లో బూటకపు ఎన్కౌంటర్ పేరుతో రాజ్యం హత్యగావించింది. ఈ తరుణంలో కామ్రేడ్ జార్జిరెడ్డి, కామ్రేడ్ జేసిఎస్ ప్రసాద్ ఏ ఆశయాలనైతే ముందుకు తీసుకొని వచ్చి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారు. వారి ఆశయాల కొనసాగింపులో భాగంగా శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, స్నేహలత చేరాలు, సాంబయ్య, వరహాలు, చాంద్ పాషా తదితరులు అమరత్వం పొందారు. విప్లవ విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ నవంబర్ ఐదు నుండి 11 వరకు అమరవీరుల వర్ధంతి సభలను నిర్వహించాలని పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం పిలుపునిస్తుంది.

నేడు దేశంలో ఎమర్జెన్సీ నాటి పరిస్థితులు ఏ విధంగా అయితే ప్రశ్నించే గొంతులను, స్వేచ్ఛను కోరే విద్యార్థులను నిర్బంధించి నియంతృత్వాన్ని కొనసాగించాయో అదే తరహాలో నేడు బిజెపి ప్రభుత్వం మతోన్మాద ఫాసిస్టు భావజాలంతో ప్రశ్నించే గొంతులను, స్వేచ్ఛను కోరే విద్యార్థులను



తప్పుడు కేసులు పెట్టి జైల్లో బంధిస్తున్నది. సమయాన్నిబట్టి భూ ఎన్కౌంటర్లు చేస్తున్నది. అనాదిగా ఎన్ని ప్రభుత్వాలు మారిన పరిపాలనలో వారి నిర్బంధకాండ మాత్రం అదే తరహాలో కొనసాగుతూనే వస్తుంది. ఎన్నో చట్టాలను సాధించుకున్న సందర్భంలో కూడా ఇంకా స్వేచ్ఛను కోరే పరిస్థితిలు ఉన్నాయంటే బిజెపి ఏ విధంగా పరిపాలన కొనసాగిస్తుందో అర్థం చేసుకోవాలి. ఒకపక్క ఫాసిస్టు భావజాలంతో మతఉన్మాదాన్ని ప్రేరేపిస్తుంది.విద్యలోచరిత్రపాఠాలనువక్రీకరిస్తుంది. పాఠ్యాంశాలలోకి మనువాద భావజాలాన్ని, కార్పొరేట్ భావజాలాన్ని చెప్పిస్తూ విద్యను కాషాయకరణ, కార్పొరేటీకరణ చేసేటువంటి ప్రయత్నాలను కొనసాగిస్తున్నది. దానిలో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానం–2020 తీసుకొచ్చి విద్యార్థుల పసి మెదళ్లను మనువాదులుగా మార్చే ప్రక్రియను కొనసాగించే ప్రయత్నం చేస్తున్నది. రాష్ట్రంలో నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ విధంగానైతే విద్యార్థుల గొంతులను నొక్కిందో అదే విధంగా అప్రజాస్వామికమైన పరిపాలన కొనసాగిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలుగా కావస్తున్న కనీసం విద్యార్థులకు స్కాలర్షిప్లు కూడా ఇచ్చే పరిస్థితి లేదు ఇక విద్యావ్యవస్థలో ఉన్న సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే విధంగా ఉన్నాయి. గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన పాత గురుకులాలకు కనీసం భవనాలు కట్టకుండా, కనీస వసతులు కల్పించలేని ప్రభుత్వం నేడు కొత్త గురుకులాలంటూ కొత్త నాటకానికి తెరలేపింది. ఏ ప్రభుత్వం ఏర్పడిన విద్యార్థి యొక్క భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే విధంగానే అధికారాన్ని కొనసాగిస్తున్నాయి తప్ప వారిని అభ్యున్నతికి ఎంత మాత్రం తోడ్పడు అందించడం లేదు. అందుకనే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థులకు పిలుపునిస్తోంది పోరాటాల ద్వారానే విద్యార్థుల హక్కులను విద్యారంగ సమస్యలను పరిష్కరించుకోగలుగుతామనే ఒక దృఢమైన సంకల్పాన్ని విద్యార్థులకు స్పష్టం చేస్తున్నది.

కావున విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్యు నూతన జాతీయ విద్యా విధానంకు వ్యతిరేకంగా ఉద్యమించమని పిలుపునిస్తున్నది. కామ్రేడ్ జార్జి రెడ్డి, జె సి ఎస్ ప్రసాద్ ఏ ఫాసిస్టు మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించి అమరులయ్యారు. వారి త్యాగాలను స్మరించుకొని ఆ స్ఫూర్తితో మతోన్మాద బిజెపి ఫాసిస్టు ప్రభుత్వానికి, విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని విద్యార్థులకు పిలుపునిస్తూ పిడిఎస్యు విప్లవ విద్యార్థి ఉద్యమ అమరవీరుల వర్ధంతి సభలను గ్రామ గ్రామాన నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద నవీన్, రాష్ట్ర నాయకులు శ్యామ్, విద్యార్థినీలు ప్రవళిక దీపిక మౌనిక లిఖిత ప్రేరణ భవాని కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు మహబూబాబాద్ జిల్లా కార్యవర్గం.

# ప్రజా పోరాటాలకు సిద్ధం కండి

## పార్టీ శ్రేణులకు జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పద్మ పిలుపు

జనశముద్రం న్యూస్,మధురవాడ

,విశాఖపట్నం,నవంబర్6

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పెను భారాలు వేసేందుకు సిద్ధమౌవుతున్నాయి. మరోవైపు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ చర్యలు వేగవంతం చేసాయి. ఈ ప్రభుత్వవిధానాలకు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి పద్మ పిలుపునిచ్చారు.

మద్దిలపాలెం, ఆరిలోవ, మధురవాడ జోన్స్ కలిసి మద్దిలపాలెం జోన్ గా ఆరిలోవ ఎర్నిమాంబ కల్యాణమండపంలో 8 వ మహాసభ జరిగింది. ఈ మహాసభ ప్రారంభంకు ముందు మాజీ కార్పొరేటర్ రెడ్డిపల్లి బాబురావు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి జిల్లా నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పార్టీ సీనియర్ నాయకులు ఆర్ పి రాజు, వి కృష్ణ మూర్తి, తవిటినాయుడు, రమణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

పద్మ మాట్లాడుతూ ఆరిలోవ, మధురవాడ, మద్దిలపాలెం ప్రాంతం విస్తరిస్తున్న ప్రాంతం. ప్రజా సమస్యలు పట్టించుకొనే పార్టీ లు లేవు ఏ సమస్య



వచ్చిన ఈ ప్రాంతం సిపిఎం పార్టీ మాత్రమే చేస్తోందని తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూములన్నీ రాజకీయ రాబందులు కాజేయడానికి ప్రయత్నం చేస్తే దానిని అడ్డుకొనేది సిపిఎం అని అన్నారు. అలాగే తూర్పునియోజకవర్గంలో పేదలకు ప్రభుత్వం ఒక్క సెంటు భూమిని ఇవ్వకపోయినా సిపిఎం భూపోరాటలు చేసి వేలాది మందికి ఇళ్ళు ఇప్పించిన ఘనత సిపిఎం దేనని అన్నారు. కరోనా సమయంలోప్రజలకుసిపిఎంఅండగానిలిచిందన్నారు . వచ్చే ఏడాదిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు భారీగా వేయబోతున్నాయి. ధరలు భారీగా పెరుగుతున్నాయి.నిరుద్యోగంభారీగాపెరగబోతుంది. వీటికి వ్యతిరేకంగా పోరాడాలి. స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం ఐక్యంగా ప్రజలను కదిలించాలని కోరారు.

ఈ మహాసభకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి గంగారావు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ కే ఎస్ వి కుమార్, బి జగన్, జిల్లా కమిటీ సభ్యులు పి మణి పాల్గొని మాట్లాడారు.

మహాసభ కు అధ్యక్షవర్గంగా పి శంకర్, భారతి, కుమారి వ్యవహరించగా దీనిలో 120 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఆరిలోవ ప్రాంతంలో రైతు బజారు, జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని, మధురువాడ భూములు కోల్పోయిన రైతులకు ఇళు ్ళ ఇవ్వాలని, చిరువ్యాపారులపై దాడులు ఆపాలని, మరో 8 సమస్యలపై తీర్మానం చేసి ఆమోదించింది. ఈ సమస్యలు పరిష్కారం అయ్యే దానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తీర్మానించింది. వి కృష్ణా రావునూతన కమిటీ ఎన్నిక కార్యదర్శిగా వి కృష్ణా రావు కమిటీ సభ్యులుగా వి నరేంద్ర కుమార్, డి అప్పలరాజు, పి శంకర్, పి వెంకటరావు, బి భారతి, డి కొండమ్మ, పి రాజ్ కుమార్, కేకుమారి, ఎం చంటి, అప్పడు, డి నాగరాజు, ఐసీ నాయుడు ఎన్నికయ్యారు

# సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం

**- కార్యకర్తలు, నాయకులకు ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా తోడుంటా...**

**- రాయచోటి మున్సిపాలిటీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**

రామాపురం – జనసముద్రం న్యూస్ నవంబర్,6 సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దామని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రామాపురం మండలం సుద్దమల్ల గ్రామం యర్రమరెడ్డిగారిపల్లె లోని స్వగృహంలో జరిగిన రాయచోటి మున్సిపాలిటీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మాజీ ఎంఎల్ఏ గడికోట మోహన్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను తయారుచేసుకుందామన్నారు.కార్యకర్తలు,నాయకు లుతనకుతోడుగానిలిచారు.. మీ మేలు మరువలేను.. ఇంకాసమిష్టికృషితోపార్టీనిబలోపేతంచేసుకుందామ న్నారు.కార్యకర్తలు, నాయకులకు ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా తోడుంటానని ఆయన భరోసా నిచ్చారు.ఈ ఎన్నికలలో జరిగిన లోపాలను సరి చేసుకుందామన్నారు. రాయచోటి పట్టణ అభివృద్ధిపై అనునిత్యం కృషి చేసిన విషయాన్ని ఆయన గుర్తు



చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు మాసాలలోనే ఏమేమి అభివృద్ధి పనులు చేయాలనుకున్నామో డిపిఆర్ లు సిద్ధం చేసి అభివృద్ధిపై దృష్టి పెట్టిన విషయాలను ఆయన వివరించారు.

ఆర్డిఓకార్యాలయంఎక్కువ అనుకున్న రాయచోటిని జిల్లా కేంద్రం చేయడం జరిగిందన్నారు. వందపడకల ఆసుపత్రి, ఆర్ టి సి బస్టాండ్ విస్తరణ, గుణ్ణికుంట్ల రోడ్, సుండుపల్లె రోడ్ విస్తరణలు, నగరవనం, డైట్ మున్సిపల్ పార్క్, రైతు బజార్, 4 పట్టణ ఆరోగ్యకేంద్రాలు, ట్రాఫిక్ పోలీసు స్టేషన్, డిఎస్పి కార్యాలయం, స్టేట్ గెస్ట్ హౌస్, అదనపు త్రాగునీటిట్యాంక్ ల నిర్మాణం, పట్టణ సుందరీకరణ పనులు, క్రికెట్ స్టేడియం, శిల్పారాం, మున్సిపల్ సభా భవనం తదితర అభివృద్ధి పనులను ఎంతమేర అభివృద్ధి చేయాలనో అంత మేర అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. 22 పార్టీ కమిటీ పదవులను త్వరలో భర్తీ చేసుకుని, పార్టీని బలోపేతం చేయాలన్నారు.మరికొన్నివిషయాలలోకఠినంగావ్యవ హరిస్తామన్నారు.ప్రాణంఉన్నంతవరకూరాజకీయాల ను కొనసాగిస్తామని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, స్టేట్ సివిల్ సప్లైస్ మాజీ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు వండాడి వెంకటేశ్వర్లు, కొలిమి హారూన్ బాష, మైనారిటీ జిల్లా చైర్మన్ బేపారి మహమ్మద్ ఖాన్, జెడ్ పి మాజీ కో ఆప్షన్ సభ్యుడు అలీ నవాజ్ ఖాన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందాదుల్లా, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, జిన్నా షరీఫ్, కౌన్సిలర్లు కొలిమి చాన్ బాష, రౌనక్, ఫయాజ్ అహమ్మద్, సుగవాసి శ్యామ్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, జానం రవీంద్ర యాదవ్, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, షబ్బీర్, సాదక్ అలీ, గౌస్ ఖాన్, రియాజ్, పల్లా రమేష్, ఇర్షాద్, అన్నా సలీం, మాజీ కో ఆప్షన్ జాఫర్ అలీ ఖాన్, జనతా బషీర్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బజ్జుబాబు, కో ఆప్షన్ అయ్యవారు రెడ్డి, బిసి సెల్ విజయ భాస్కర్, ఇర్షాద్, ఇమ్రాన్, మహేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆనందరెడ్డి,మయాన అష్రఫ్ అలీ ఖాన్, సైదియా హోల్ ఖలీం, కొత్తిమీర ప్రసాద్, అబుజర్, చిన్న సంజీవయ్య, యువజన విభాగం అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్, నాగేంద్ర, అష్రఫ్, పొదలపల్లె గోపాల్ రెడ్డి, నవాజ్ క్రిష్,యూసుఫ్, అజ్మతుల్లా ఖాన్, జావీద్, అమీర్, అశోక్, రోటరీ హుసేన్,నవాజ్ తదితర నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ వారి దివ్య సముఖమునకు,

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం, జనసేన పార్టీ అధ్యక్షుడైన పసుపులేటి రాము అను నేను ఈరోజు అనగా ది.6-11-2024 తేదీన మీకు ఫిర్యాదు చేయునది ఏమనగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి తరుపున గెలిచిన జనసేన పార్టీ శాసనసభ్యుల ప్రతిష్ట దిగజార్చి వారి గౌరవ మర్యాదలకు భంగం కలిగించేలా లక్షలాది జనసేన కార్యకర్తల మనోభావాలు దెబ్బ తినేలాగా యూట్యూబ్ ఛానల్ లో పవన్ ని పట్టించుకోని జనసేన ఎమ్మెల్యే అను క్యాప్షన్ తో ........ లింకులో ఫేస్బుక్లో అసభ్యకరంగా వ్యాఖ్యానించిన ఛానల్ విషయమై విచారణ జరిపి సదరు లింకును యూట్యూబ్ ఛానల్ లోకి పంపినవారు ఎవరు సబ్స్క్రైబ్ చేసిన వారు ఎవరు ఫేస్బుక్ లోకి పంపినవారు ఎవరు విషయాలపై కేసు నమోదు చేసి సమగ్ర విచారణ జరిపి అందుకు కారణమైన సదరు



ఛానల్ నిర్వహించిన వ్యక్తులపై వారికి సహకరించి గౌరవ శాసనసభ్యులపై అసభ్యకరంగా సామాజిక మాధ్యమాల ద్వారా ట్రోల్ చేసిన, చేస్తున్న వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకొన వలసిందిగా కోరుచున్నాము కేసు నమోదు చేసే వారిని కఠినంగా శిక్షించే మరలా ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని వలసిందిగా కోరి ప్రార్థిస్తున్నాను లేనిచో రాష్ట్రవ్యాప్తంగా మరియు నియోజకవర్గ స్థాయిలో అన్ని మండలాలలో అన్ని గ్రామపంచాయతీలో జనసేన కార్యకర్తలు మరియు వీర మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయబడతామని తెలియజేస్తున్నాను.

కనుక సదరు పై విషయంలో జనసేన పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యే పై యూట్యూబ్ ఛానల్ ద్వారా ఫేస్బుక్ సామాజిక మాధ్యమాల ద్వారా జరిగిన అవమానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వెంటనే అందుకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని జనసేన పార్టీ శాసనసభ్యుల ప్రతిష్టకు గౌరవానికి భంగం కలవకుండా చూడవలసిందిగా తమరిని కోరుతూ వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకొని వలసిందిగా కోరడమైనది.

జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము పోలవరం నియోజకవర్గం.

# విద్యార్థులుమత్తు పదార్థాలకు బానిసలు కాకండి: ఎస్సై సంధ్యారాణి



జనసముద్రం న్యూస్ మాచర్ల నవంబర్ 6.
స్థానిక ఎస్ కే బి ఆర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తుపదార్థులకు అలవాటు పడకూడదని సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టౌన్ ఎస్ఐ సంధ్యారాణి ,ఎస్ కే బి ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కే జ్యోతిష్ కుమార్ అధ్యక్షత వహించారు . అర్బన్ఎస్ఐ సంధ్యారాణి మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు, చెడు అలవాట్లు కలిగిన వ్యక్తులకు దూరంగా ఉండాలని కోరారు. తల్లిదండ్రులు , ఉపాధ్యాయ పట్లగౌరవం కలిగి ఉండాలన్నారు. బి విద్యార్థులందరూ కూడా క్రమశిక్షణతో ఉండాలని ఆడపిల్లలందరూకూడాసహాయంగాను అవసరమైనప్పుడు వారికి తగిన భద్రత ఏర్పాటు చేయడంలో విద్యార్థులు కూడా ముందుండాలని తెలియజేశారు అదే విధంగా ప్రిన్సిపల్ బాలయ్య గారు మాట్లాడుతూ విద్యార్థులందరూ కృషితో చదువుకొని జీవితంలో ముందుకు సాగాలని ప్రతి ఒక్కరు వారికున్న జ్ఞానంతో మంచి అలవాట్లు అలవర్చుకొని తోటి విద్యార్థులకు ఎటువంటి చెడు అలవాట్లు ఉన్న వారిని మంచి మార్గంలో నడిపే విధంగా చెప్పాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాజు మాట్లాడుతూ విద్యార్థులందరూ విద్యార్థులు అంటే చదువు మాత్రమే కాదు క్రమశిక్షణ కూడా చాలా ముఖ్యమని కాబట్టి విద్యార్థులు అందరూ ఎటువంటి పదార్థాలకు మరియు అల్లర్లకు పాల్పడే వ్యక్తులకు దూరంగా ఉండి అటువంటి వారిని మార్చడానికి ప్రయత్నించాలని తెలియజేశారు అదే విధంగా ఈ అవకాశం ఇచ్చినటువంటి ఎస్కేవీఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలయ్య గారికి మరియు టీచర్లు అందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, చైతన్య ,శ్రవణ్ ,సతీష్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఇది కక్షపూరిత ప్రభుత్వం కాదు, రాష్ట ప్రభుత్వ అభివృద్ధి కోసం ఏర్పడ్డ ప్రభుత్వం : జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులి హరి

**- మాజీ మంత్రి అంబటికి మాస్ వార్నింగ్.**
**- అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన జనసైనికులు.**

జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 6.
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి పులి హరి మాట్లాడుతూ, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో పల్నాడు జిల్లాలో మొట్టమొదటిసారిగా రావడం జరిగిందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 15 వందల ఎకరాల భూములు ఫ్యాక్టరీ కోసం తీసుకొని, ఫ్యాక్టరీ కట్టకపోగా, అటవీ భూమి సైతం రెవెన్యూ భూమిగా మార్చి, అవినీతి కి పాల్పడడం జరిగిందని



తెలిపారు.
జగన్మోహన్ రెడ్డి స్వార్థ రాజకీయాల కోసం ఆస్తులు పెంచుకోవడం జరిగిందని, పవన్ కళ్యాణ్ సొంత నిధులు ఖర్చు చేసి రాజకీయం చేస్తున్నారని తెలిపారు.
సరస్వతీ భూములు సమీక్ష కోసం పల్నాడు కు వచ్చిన పవన్ కళ్యాణ్ పై అంబటి రాంబాబు, పేర్ని నాని, కాసు మహేష్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడటం జరిగిందని, ముఖ్యంగా అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే జన సైనికులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మీకు అధికార మదం ఇంకా దిగినట్లు లేదని ఇలానే మాట్లాడితే బయట తిరగలేరని హెచ్చరించారు.
ఇది కక్షపూరిత ప్రభుత్వం కాదని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం ఏర్పడ్డ ప్రభుత్వం మని పవన్ కళ్యాణ్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గం జనసేన నాయకులు బూసా రామాంజనేయులు, మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు మరియు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రం న్యూస్ నవంబర్ 6, మాచర్ల.
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. బుధవారం మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపంలో జరిగిన మాచర్ల నియోజకవర్గ స్థాయి పాస్టర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాస్టర్ల సంక్షేమానికి ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి నివేశన స్థలాలు తోపాటు గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో కమ్యూనిటీ హాల్ సైతం నిర్మిస్తానని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే జూలకంటి కి పాస్టర్లు సాదర స్వాగతం పలికి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. ఈ సమావేశంలో మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు , పాస్టర్లు మరియు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పసుపులేటి శ్రీను రెండవ వర్ధంతి సందర్భంగా అద్భుత అన్నదానం



రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ నవంబర్ 06
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం రెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు పసుపులేటి నరసింహులు, పసుపులేటి వెంకట లక్ష్మమ్మ దంపతుల ముద్దుల కుమారుడు పసుపులేటి శ్రీనివాసులు రెండవ వర్ధంతి సందర్భంగా వారి తండ్రి పసుపులేటి నరసింహులు వారి తల్లి పసుపులేటి వెంకటలక్ష్మి వారి సోదరుడు పసుపులేటి నరసింహ వారి మిత్రుడు ఎల్ఐసి లక్ష్మి నరసయ్య జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునకు నిత్యవసర సరుకులు అందించి ప్రత్యేకమైన భోజనాలను ఏర్పాటు చేశారు. ఎంతోమంది వయో వృద్ధులు, దివ్యాంగులు, చిన్నారులు ఆకలి తీర్చుకున్నారు. 06/11/2024 జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ప్రత్యేకమైన భోజనాలతో ఎంతోమంది ఆకలి తీర్చుకున్నారు పసుపులేటి వారి కుటుంబ సభ్యులకు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

# సికింద్రాబాద్ రీజినల్ త్రైమాసిక ప్రగతి చక్ర అవార్డులు మంగళవారం నాడు జీడిమెట్ల డిపోలో ఘనంగా నిర్వహించారు.

కూకట్ పల్లి, ప్రతినిధి జనసముద్రం నవంబర్ 06 జీడిమెట్ల డిపోలో ప్రగతి చక్ర అవార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డిపో ఇద్దరి డ్రైవర్ లకు, ఒక కండక్టర్ కి బెస్ట్ కె.యం.పి.యల్. బెస్ట్ ఇ. పి.కె అవార్డు లను రీజినల్ లెవెల్ లో అందించారు. ఈ కార్యక్రమంలో.అవార్డులను టిజిఎస్ ఆర్టీసీ ఆరేం కుష్రో ఖాను అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆరేం. ఓ. కవిత రూప్లా గారు మరియు డిప్యూటీ ఆరేం ఎం. చౌహాన్ గారు మరియు అన్ని డిపోల డి.యం.లు, అసిస్టెంట్ మేనేజర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సేఫ్టీ డ్రైవర్ ఇన్స్ట్రక్టర్లు, మరియు సికింద్రాబాద్ రీజియన్ లో ఉన్న ప్రతి ఒక్క డిపోలో కి సంబంధించి అవార్డు గ్రహీతలు మరియు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.




కూకట్ పల్లి డిపో సంబంధించి సోంజి డ్రైవర్ బెస్ట్ కి ఏం పి ఎల్ మరియు ఎండి ఫయాజ్ డ్రైవర్ బెస్ట్ కె ఎం పి ఎల్ మరియు ఆంజనేయులు కండక్టర్ బెస్ట్ ఈపీకే సాధించినందుకు వారికి శాలువా మరియు ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. అలాగే సికింద్రాబాద్ రీజియన్ లో గల 11 డిపోలలో అవార్డు గ్రహీతలను ఘనంగా సత్కరించారు. 11 రీజియన్లలో సికింద్రాబాద్ రీజియన్ మొదటి స్థానంలో ఉందని ఇదంతా డ్రైవర్ కండక్టర్ మెకానిక్ సోదరుల వల్లనే సాధ్యమైందని రీజినల్ మేనేజర్ సికింద్రాబాద్ అన్నారు. ఇలాంటి ఫంక్షన్స్ మరిన్ని జరుపుకోవాలని మంచి ప్రతిభ చూపించిన ప్రతి ఒక్కరికి ఇలాంటి ఫంక్షన్ ద్వారా అభినందించి వారికి క్యాష్ రూపంగా కూడా అవార్డులు ఇస్తామని ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో 11 డిపోలకు సంబంధించిన డిపో మేనేజర్లు కూడా రీజినల్ మేనేజర్ గారు శాలువాతో సత్కరించారు. డిపో మేనేజర్లు వారి వంతు కృషి చేసి డ్రైవర్లకి సరియైన అవగాహన కలిగించి మనిషికి ఏం పేరు సాధించి సంస్థకు ఆదాయాన్ని అందించినందుకు గాను వారిని అభినందించారు.

# యువకుడి ఆత్మహత్య

జనసముద్రం న్యూస్, నవంబర్ 6
చిన్న శంకరంపేట్ మండలం,మెదక్ జిల్లా:



అనారోగ్య సమస్యతో బాధపడుతున్న యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చిన్న శంకరంపేట మండలం కొరివి పల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ నారాయణ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన లాలు (25) రెండు రోజుల క్రితం ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయాడు. అతని కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో గాలించినప్పటికీ లాలు ఆచూకీ లభించలేదు. బుధవారం ఉదయం పొలాలకు వెళ్తున్న రైతులకు లాలు తన పొలంలోని చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించి కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ తెలిపారు.

# తీన్మార్ మల్లన్న వాక్యాలను ఖండించిన యాదవ సంఘం నాయకులు గాలం వెంకన్న యాదవ్..



దామరచర్ల మండలం.
నవంబర్ 6.(జనసముద్రం న్యూస్):
మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన బీసీ గర్జన సభలో ముఖ్యమంత్రిపై అలాగే శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పై అనాలోచితంగా తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా యాదవ సంఘం నాయకులు గాలం వెంకన్న యాదవ్ అన్నారు,మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మంత్రి పదవి పై ఆశతో బిసి కులాలను బీసీ రాజకీయ నాయకులను పావులుగా వాడుకుంటున్నారని బీసీ కులాలను వాడుకొని బీసీ గర్జన సభతో తన ఉనికిని పెంచుకొని రాజకీయంగా పైకి రావాలని వేరే కులాల వాళ్లను కించపరచడం సబబు కాదని ఇదే తీన్మార్ మల్లన్న తన ఎమ్మెల్సీ ఎన్నికలలో తన గెలుపు కోసం పనిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరి వారి సహకారంతో గెలిచిన అనంతరం అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు,రాజకీయంలో ఏ నాయకుడు గెలవాలన్న అన్ని కులాల వారు అన్ని మతాల వారి మద్దతు ఉంటేనే గెలవగలం అని ఏ ఒక్కరి కులం మతంతో గెలవలేం కాబట్టి రాజకీయాలకు మతాలకు మధ్య చిచ్చు పెట్టడం సరైన పద్ధతి కాదని మల్లన్న పరిస్థితి ఒడ్డు దాటాక ఓడను కాల్చేలా తయారయ్యారని ముఖ్యమంత్రిపై మరియు ఎమ్మెల్యేలపై చేసిన అనిచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# మత్తు పదార్థాలకు యువత మానస కావద్దు ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు




జనసముద్రం న్యూస్:(నవంబర్ 6)హుజురాబాద్.
మత్తుపదార్థాలకు యువత బానిసైతే జీవితాలు సర్వనాశనమవుతాయని ఎక్సైజ్సీఐ శ్రీనివాసులు తెలిపారు. మున్సిపల్ పరిధి బోర్నపల్లిలోని జడ్పీహెచ్ఎస్,వీణవంక బీసీ వెల్ఫేర్ పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ.. మత్తు పదార్థాలను తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ కు దూరంగా ఉండి విలువలతో కూడిన జీవితాన్ని నిర్మించుకుంటూ,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వినోద్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సంపత్, బి రాజిరెడ్డి,ఎక్సైజ్ సిబ్బంది, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నాపురంలో 18వ మహా పడిపూజా మహోత్సవం






జనసముద్రం న్యూస్, నవంబర్ 06,
కొయ్యలగూడెం మండల రిపోర్టర్,
ఏలూరు జిల్లా, కొయ్యాలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో ఈరోజు సాయంత్రం బుట్టాయగూడెం రోడ్ లో సొసైటీ పెట్రోల్ బంకు వెనుక ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు చరమళ్ళ రాంబాబు వారి కుమారుడు రవి కిరణ్ గారి ఆధ్వర్యంలో మహాపడి పూజా మహోత్సవం తాంత్రిక పద్ధతిలో కేరళ శబరిమల ఆలయ పూజా విధానంలో ఏలూరు జిల్లా చాట్రాయి మండలం, పోలవరం గ్రామ వాస్తవ్యులు శ్రీ మల్లికార్జున గురుస్వామి వారిచే మహా పడిపూజా మరియు పల్నాడు జిల్లా నరసరావుపేట గ్రామ వాస్తవ్యులు దప్పు.శీను గురుస్వామి వారిచే అయ్యప్ప స్వామి వారి గానామృతం నిర్వహించబడింది , ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , గురు స్వాములు , అయ్యప్ప స్వాములు, భవానీలు, ఇతర దీక్షాపరులు, భగవత్ బంధువులు పాల్గొన్నారు.

# ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల గణన సర్వే.



జనసముద్రం న్యూస్
హుస్నాబాద్ నవంబర్ 6:
ఎలుకతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల గణన సర్వేను ఈరోజు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ని మరేటర్స్ ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబాల వివరాలను తీసుకొని ఎన్నుమరేషన్ స్టిక్కర్స్ అంటించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్వే సూపర్వైజర్ లావణ్య ఎన్నిమరేటర్స్ ఎదురు గట్ల రాజేష్ 'డి రవీందర్ బి రాజు లు సర్వేలో పాల్గొనడం జరిగింది

# కులగణన సర్వేను ప్రారంభించిన ఎంపీ,ఎమ్మెల్యేలు



యాదాద్రి భువనగిరి జిల్లా
నవంబర్.06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్
వలిగొండ మండల కేంద్రంలో సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయ,కుల సర్వేను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మందుల సామెల్,వేముల వీరేశం తో కలిసి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని,ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపి అన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు.

# భద్రాచలంబిఆర్ఎస్ మండల కన్వీనర్లను ప్రకటించిన జిల్లా అధ్యక్షులు రేగా



జనసముద్రంనవంబర్ 6 బ్యూరోచీఫ్ :
భద్రాచలం మండలం బిఆర్ఎస్ కన్వీనర్ గా ఆకోజు. సునీల్ కుమార్, కోకన్వీనర్గారేపాక. పూర్ణచంద్రరావు లను నియమిస్తున్నట్లు మాజీ శాసనసభ్యులుభద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు తెలియజేశారు. తమకు పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గారికి నియోజకవర్గ లీడర్స్ మానెరామకృష్ణకు రావులపల్లి రాంప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలాకృషి చేస్తామని మండల కన్వీనర్స్ తెలియజేశారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పూర్తయ్యేనాటికి ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా
జనసముద్రం న్యూస్ నవంబర్ 06: ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పూర్తయ్యేనాటికి ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం కీసర మండలం లోని రాంపల్లి దాయర, గోధుమకుంట, శామీకర్ పేట్ లోని అంతాయిపల్లి లలో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తాతో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సర్వే పూర్తయ్యేనాటికి ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని ఎంపిడిఓ లకు సూచించారు. ఇక్కడ ఇళ్లు ఉండి, ఇతర జిల్లాలలో నివాసముంటున్న వారు స్వచ్ఛంధంగా ఎక్కడైన ఒక చోట మాత్రమే వారి వివరాలు నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్యుమరేటర్లకు అవసరమైనచో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని నోడల్ అధికారులకు సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను భద్రపరిచేందుకు అవసరమైన ఫైల్ ఫోల్డర్లను, బ్యాగులను ఎన్యుమరేటర్లకు అందించాలను సూచించారు. కలెక్టరు ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి, సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని,మీకుఎన్ని ఇండ్లు కేటాయించారని సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్ ను అడిగి తెలుసుకున్నారు.
ఈ సర్వేలో తదుపరి వివరాలను సేకరించేటప్పుడు కుటుంబయజమానులు వారి వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను ఎన్యుమరేటర్లకు చూపించేలా తెలపాలన్నారు. సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు హాజరవుతున్నారా అని ఎంపిడిఓ గ్యాం నాయక్ ను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో ఇంటి యజమానుల వివరాలను కలెక్టరు నేరుగా అడిగి తెలుసుకొని, స్టిక్కర్ అతికించారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్సీ డెవలప్ మెంట్ ఆఫీసర్ వినోద్ కుమార్, కీసర ఎంపిడిఓ గీన్యా నాయక్, నోడల్ ఆఫీసర్ సుకీర్తి, తహాసీల్దారు అశోక్ కుమార్, శామీర్ పేట్ తహాసీల్దారు యాదగిరిరెడ్డి, తూంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకట గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి వీరమణ సందర్భంగా సత్కారం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్

**- జన్నారం మండల తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్**
**బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు**



ఖానాపూర్ నియోజకవర్గం నవంబర్ 6 (జనసముద్రం న్యూస్) ఇంటి వల్ల పదవి విరమణ పొందిన దండేపల్లి ఏఎస్ఐ గా విధులు నిర్వహించి ఇటీవల పదవీ విరమణ చేసిన ఆజ్మీర పున్నం చందు నాయక్ దంపతులను శాలువాతో సత్కరించిన ఖానాపూర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్.
ఈ సందర్భం గా జాన్సన్ నాయక్ మాట్లడుతూ పోలీసులు తమ విధి నిర్వహణ లో ఎంతో ఒత్తిడికి గురవుతారని ,ఉద్యోగరీత్యా కుటుంబాలకు ,తమ పిల్లలకు దూరంగా ఉండి విదులు నిర్వహిస్తారు అని అన్నారు ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబంతో ఆనందము గా గడపాలని ఆకాంక్షించారు .
వారి వెంట జన్నారం మండల తాజా మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ బిఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు ప్రజ ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు









## 2024 సం. నకు ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్ల ఆహ్వానం :జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ,నవంబర్.6: మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, ఓటు హక్కు వినియోగించుకోవడం పై 2024 సంవత్సరంలో ఓటర్లకు అవగాహన పెంపొందించి చైతన్య పరచడానికి కృషి చేసిన ఉత్తమ ప్రచారానికి సంబంధించి, భారత ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. మీడియా హౌస్ ల నుండి 2024 సం.నకు ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్స్ ను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఈ అవార్డులు నాలుగు విభాగాల్లో ఉన్నాయని, ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్‌లైన్ సోషల్ మీడియాకు ఒక్కొక్కటి చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఓటరు హక్కులపై అవగాహన పెంపొందించడం, ఎలక్షన్ టెక్నాలజీ అంశాలను ప్రచారం చేయడం వంటి అంశాల్లో ప్రాముఖ్యతను చూపిన మీడియా సంస్థలను గుర్తించడం ఈ అవార్డుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ అవార్డులను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, 2025 జనవరి 25వ తేదీన అందజేయనున్నట్లు తెలిపారు.

ప్రచార నాణ్యత, ఖచ్చితత్వం, ప్రజా పరిజ్ఞానం, ఓటర్లకు సరైన సమాచారాన్ని అందించడం, ప్రత్యేక కథనాలు, చర్చలు వంటి అంశాల ఆధారంగా ఈ అవార్డులను నిర్ణయిస్తారని, ప్రతి విభాగంలో పాల్గొనే సంస్థలు తమ ప్రచారం యొక్క సారాంశం, ప్రచురణ లేదా ప్రసారం యొక్క వార్త ఇతర సంబంధిత ప్రచార కార్యకలాపాలతో సహా నిజ ప్రతులను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 10,2024 లోగా తమ సిఫార్సును రాజేష్ కుమార్ సింగ్, అండర్ సెక్రటరీ (కమ్యూనికేషన్), ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, నిర్వచన్ సదన్, అశోక రోడ్, న్యూ ఢిల్లీ...110001 చిరునామాకు పంపాలని పేర్కొన్నారు. ఈమెయిల్‌లో media-division@eci.gov.in కు పంపవచ్చని, హిందీ లేదా ఇంగ్లీష్ కాకుండా ఇతర భాషలలో ఉన్నట్లైతే ఆంగ్ల అనువాదాన్ని కూడా జతపరచాలని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ( ఈసీఐ ) ప్రకటించిన 2024 ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు గాను క్రింది చూపిన నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయని తెలిపారు. ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్‌లైన్ సోషల్ మీడియా విభాగాల్లో అవార్డులు అందిస్తారన్నారు. ప్రతి విభాగంలో ఉన్నత ప్రమాణాలు తీసుకున్న ప్రసార సమయం, సామర్థ్యం, మరియు ప్రజలపై చూపిన ప్రభావం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు. ప్రింట్ మీడియా ప్రచురించిన వ్యాసాల సంఖ్య, ఆర్టికల్స్ ప్రచురించిన ప్రింట్ ఏరియా స్క్వేర్ సెంటీమీటర్లు, మరియు పాఠకులలో అవగాహన కల్పించేందుకు చేసిన కార్యక్రమాల సమాచారాన్ని పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ వెబ్ అడ్రస్ లింక్ ఫుల్ సైజ్ ఫోటో కాపీ న్యూస్ పేపర్ ప్రింట్ కాఫీ ఆర్టికల్స్ సమర్పించాలని తెలిపారు. టెలివిజన్, రేడియో ఎంట్రిలకు ప్రసారమైన కార్యక్రమం యొక్క వ్యవధి, ఫ్రీక్వెన్సీ, మొత్తం ప్రసార సమయం వివరాలను సిడి డివిడి లేదా పెన్ డ్రైవ్ ద్వారా సమర్పించాలని తెలిపారు. ఆన్‌లైన్ సోషల్ మీడియా పోస్ట్‌లు, బ్లాగ్‌లు, ట్వీట్‌లు, లేదా ఇతర సోషల్ మీడియా ప్రచారాల సమీక్షను, మరియు వాటి ప్రభావం వివరాలతో పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ వెబ్ అడ్రస్ లింక్ ఆన్లైన్ యాక్టివిటీ వివరాలు సమర్పించాలని సూచించారు. 2024 సంవత్సరం లోనే ప్రసారం, ప్రచురణ లేదా ఆన్‌లైన్‌లో పోస్టు చేయబడాలని, ఇతర భాషలలో సమర్పించినట్లైతే ఆంగ్ల అనువాదం తప్పనిసరి అని తెలిపారు. ప్రతి ఎంట్రీ కి సంస్థ పేరు, చిరునామా, టెలిఫోన్, ఫ్యాక్స్ నంబర్లు, ఈమెయిల్ ,తదితర పూర్తి వివరాలతో 10 డిసెంబర్ 2024 లోగా పంపాలని పేర్కొన్నారు. ప్రతి ఎంట్రీని ప్రచారం నాణ్యత, సరికొత్త ప్రచార పద్ధతులు, ప్రజలపై సాధించిన ప్రభావం వంటి అంశాల ఆధారంగా ఆమోదిస్తారని తెలిపారు

## ప్రమాదకరంగా రహదారులు
## రోడ్లపై వరి ధాన్యం ఆరబెట్టడంతో ప్రయాణికుల ఇక్కట్లు

జనసముద్రం న్యూస్ జమ్మికుంట (టౌన్)ప్రతినిధి: 6 నవంబర్
కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని జమ్మికుంట, ఇల్లంతకుంట రహదారులు ధాన్యరాశులతో పేరుకు పోతున్నాయి. తద్వారా ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని వాహనదారులు తమ ఆవేదనను వెల్లడిస్తున్నారు.
రైతులు తమ వరి పంట ధాన్యాన్ని రోడ్లమీద ఆరబెట్టడంతో రోడ్లు పూర్తిగా కబ్జాకు గురవుతున్నాయి.
జమ్మికుంట నుండి హుజురాబాద్ ప్రధాన రహదారులు పూర్తిగా ధాన్యరాశులతో నిండుకు పోవడంతో గతంలో చాలా ప్రమాదాలు జరిగి మరణించిన సందర్భాలు కూడా ఉన్నాయి.
ధాన్యరాశులతో తెల్ల కవర్లు (సంచులు) వాటిపై బండరాళ్లు ఉండడం మూలంగా టు వీలర్ బైక్స్, కార్లు, ఆర్టీసీ బస్సులు ఆటోలు ఢీకొని మరణించిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి.



జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామం ఆవాస ప్రాంతంలో రోడ్లపై రైతులు వరిధాన్యం ఆరబెట్టడంతో రాకపోకలు ఇక్కట్లుగా మారాయి. రాత్రి వేళలో రోడ్డు ప్రయాణాలు అంటేనే భయపడే పరిస్థితి నెలకొంది.
ఆర్ అండ్ బి శాఖ అధికారులు, జమ్మికుంట పోలీస్ శాఖ సిబ్బంది తక్షణమే స్పందించి పరిశీలనలు చేపట్టి
రోడ్డు ప్రమాదాలు జరగకుండా రాకపోకలు సవ్యంగా జరిగేలా చూడాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత




యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.06,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం ఆరూరు గ్రామ వాస్తవుడైన సారగండ్ల నవీన్ బుధవారం తెల్లవారుజామున యాక్సిడెంట్లో మృతి చెందడం జరిగింది.మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి నేనున్నాను అంటూ భరోసా కల్పించి,ఆత్మ ఎక్కడున్న శాంతి చేకూరాలని ప్రార్థించి వారి కుటుంబానికి రూ.5016/- ఆర్థికసాయం అందజేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిఎన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆరూరు మాజీ సర్పంచ్ జినుకల దానయ్య,నిమ్మలగుట్ట బిక్షం,బండి రవి,గణేష్,దాసు,నరసింహ,శీను,రాజు,ఆరూరు బిజెపి బూత్ అధ్యక్షుడు ఆవుల బిక్షపతి,ప్రజలు,యువకులు వారి మృతదేహానికి నివాళులర్పించారు.

## భువనగిరి బస్టాండ్ లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

యాదాద్రి భువనగిరి జిల్లా
నవంబర్.06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
భువనగిరి బస్టాండ్ లో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని పోలీసులు తెలిపారు.మృతుడు సుమారు 40 సంవత్సరాల వయస్సు,ఆరెంజ్ కలర్ టీ షర్ట్,నీలం రంగు పాయింట్ ధరించి ఉన్నాడని పేర్కొన్నారు.ఆర్టీసీ కంట్రోలర్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.మృతుడి ఆచూకీ తెలిసినట్లయితే భువనగిరి పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 8712662803 కు సంప్రదించాలని పేర్కొన్నారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram